కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 10, నవంబర్ 2023 16 పేజీలు



## ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే ఒక గుర్తింపు



16లో...

- సిరిసిల్ల ఎమ్మెల్యేగా చెప్పుకోవడానికి గర్వపడుతున్నా
- బాధ్యత పెరిగింది.. ఇతర ప్రాంతాల్లో తిరుగుతున్న
- మరోసారి బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపిస్తారనే నమ్మకం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు
- సిరిసిల్ల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

# పోటీకి సై అంటున్న గల్ఫ్ సంఘాల నాయకులు



**శాసన సభ బరిలో ఐదుగురు గల్ఫ్ సంఘాల నేతలు**

**నలుగురికి సింహం గుర్తు - ఒకరు ఇండిపెండెంట్**

**అసెంబ్లీలో తమ సమస్యల పై పోరాటానికే పోటీ**

**గల్ఫ్ జెఏసి అభ్యర్థులు గల్ఫ్ బాధిత కుటుంబాల మద్దతుపై ఆశలు**

2లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా గెలుపొంది గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన మాట నెరవేర్చకపోవడంతో గల్ఫ్ సంఘాల నాయకులు అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తామన్న మాట ప్రకారం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఐదుగురు గల్ఫ్ సంఘాల నాయకులు సిద్ధమయ్యారు. పార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి భి పారాలు పొందారు. తెలంగాణ ఉద్యమంలో సిఎం కేసిఆర్ తెలంగాణ వచ్చినా కేరళ రాష్ట్రం వలే గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చాడని గల్ఫ్ జెఏసి నాయకులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా 500 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం, మృతి చెందిన గల్ఫ్ కార్మికులకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం, మోసపోయిన కార్మికులకు పుణరావసం కల్పించడం, స్వదేశానికి వచ్చిన తరువాత తక్కువ వడ్డీ రేటుకే రుణాలు ఇవ్వడం ఇలా అనేక రకాల కార్మికులను అదుకుంటానని చెప్పన బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు గడిచిన ఒక్క హామి నెరవేర్చ లేదని గల్ఫ్ జెఏసి నాయకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.



## కేంద్రం ఇచ్చిన నిధులు.. కేసిఆర్ కుటుంబం తింటుంది

**కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ ధ్వజం**

**హుజురాబాద్ బిజెపి రోడ్‌షోకు ఆశేశంగా తరలివచ్చిన జనం**

**నా ఇంటికి మనిషి వస్తే.. అతనిలో కులం, మతం గుర్తుకు రాదు**

**వారి కళ్లల్లో సంతోషం ఉందా.. దు:ఖం అందా మాత్రమే చూస్తా.. చేతనైతే చేయుతనిందిస్తా**

**ఈ పదవి హుజురాబాద్ ప్రజలు పెట్టిన భిక్ష.. ఈటల**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతదేశంలో 29 రాష్ట్రాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతుంటే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి నత్తనడకన నడుస్తుందని, దానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుటుంబ పరిపాలన కొనసాగడం వలన వారు మాత్రమే అభివృద్ధి చెందారని, వారి కుటుంబానికే రాజకీయ ఉద్యోగాలు దక్కాయని, నిరుద్యోగ యువత రోడ్డున పడ్డారని కేంద్ర సహాయక మంత్రి జితేందర్‌సింగ్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

16లో..

## కౌంటింగ్ నిర్వాహణకు ఏర్పాట్లను చెయ్యాలి

**జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** సాధారణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కొరకు ఎస్సారార్ కళాశాలలో కావలసిన ఏర్పాట్లను ముందుగానే సమకూర్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అధికారులకు సూచించారు.

## ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సిఎన్.శ్రీధర**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్నికల విధులను అధికారులు సమన్వయంతో నిర్వహిస్తూ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సిఎన్.శ్రీధర అన్నారు.



2లో..

# పోటీకి సై అంటున్న గల్ఫ్ సంఘాల నాయకులు








మొదటి పేజి తురువాయి..

కాగా గల్ఫ్ జెఎసి నాయకులు ఈ అసెంబ్లి ఎన్నికలలో పోటి చేసి గెలుపొంది అసెంబ్లీలో తమ సమస్యలపై పోరాడుతామని అందుకే పోటి చేస్తున్నామని వాపోతున్నారు. ఈ పార్టీ సిద్దంతం సారనాథ్‌లోని అశోకుని స్థూపంలో నాలుగు సింహాల స్పూర్తిగా నేతా జీ సుభాష్ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఇచ్చిన ధైర్య సాహసాలతో రాబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నలుగురు గల్ఫ్ సంఘాల నాయకులు ఎటీ చేస్తున్నారు. అశోకుని సారనాథ్ స్థూపంలో నాలుగు సింహాలు వీపు వీపు కలుపుకొని వృత్తాకారంలో నిలుచుండి ముందుకు చూస్తు ఉంటాయి. వెనుకవైపు ఉన్న నాలుగో సింహాన్ని చూడలేము. నాలుగు సింహాలు నాలుగు లక్షణాలను పవర్(శక్తి/అధికారం), కరేజ్ (ధైర్యం)కాన్ఫిడెన్స్ (విశ్వాసం), ఫేత్ (నమ్మకం) ను సూచిస్తాయి. భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులుగా గుగ్గిల్ల రవిగౌడ్,(వేములవాడ), చెన్నమనేని శ్రీనివాస్‌రావు(కోరుట్ల), స్వదేశ్ పరికిపండ్ల(నిర్మల్), ధర్మపురి నియోజకవర్గం నుండి బుత్కురి కాంత లు నలుగురి ఇప్పటికే బీ-ఫారాలు పొంది సింహాం గుర్తుతో అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నారు. కాగా బుత్కురి కాంత విదేశాలలో తన భర్తను కొల్పోయి భాదలు అనుభవించిన బాధితురాలు కాంత కరీంనగర్ జిల్లా ప్రవాసి మిత్ర లేభర్ యునియన్ జిల్లా అధ్యక్షురాలిగా పని చేస్తు ఎందరికో స్పూర్తిగా నిలిచారు. కాంత కు పార్వర్డ్ బ్లాక్ నుండి రాష్ట ప్రదాన కార్యదర్శి బండ సురెందర్ రెడ్డి భి పారం అందజెశారు. సిరిసిల్ల నుండి కృష్ణ దొనికెని అభ్యర్థిత్వాన్ని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పరిశీలిస్తోంది. కాగా కొన్ని సమీకరణాల వలన టికెట్‌ను పార్టీ అధిష్టానం పెండింగ్‌లో ఉంచింది. టికెట్ వచ్చినా రాకున్నా సిరిసిల్ల నుంచి కృష్ణదొనికెని ఇండిపెండెంట్‌గా కనిపించని నాలుగో సింహంవలె రంగంలో నిలవడం ఖాయం అని గల్ఫ్ సంఘాల ప్రతినిధులు తెలిపారు. కాగా గల్ఫ్ కార్మికుల సమస్యలకై గత కొన్ని సంవత్సరాల నుండి గల్ఫ్ జెఎసి నాయకులు, గల్ఫ్ కార్మిక సంఘాల నాయకులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక వినతిపత్రులు ఇచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకై ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడంతో పాటు కేరళ రాష్ట్రం వలె తెలంగాణ గల్ఫ్ కార్మికుల కొరకై బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి గల్ఫ్ కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, గత రెండు మెనిఫెస్టోలో పెట్టినప్పటికీ, ఇంత వరకు అమలు చేయలేదని, మూడో సారి మెనిఫెస్టోలో కూడా గల్ఫ్‌కార్మికుల సమస్యల పరిష్కారానికై ఎలాంటి హామీ ఇవ్వలేదని మండిపడుతున్నారు. అందులో భాగంగానే గల్ఫ్ జెఎసి నాయకులు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామని పదేపదే చెప్పినారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో జగిత్యాల, కోరుట్ల, నిర్మల్, వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి సిద్దమయ్యారు. అందులో భాగంగానే గల్ఫ్ జెఎసి ద్వారా కాకుండా జగిత్యాల నియోజక వర్గం నుండి బిజెపి టికెట్ కై ప్రయత్నాలు చేశాడు. బిజెపి అదిష్టానం సమికరణలో భాగంగా మహిళ బొగ శ్రావణికి కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో నరేంద్ర న్నిరు పోటినుండి తప్పుకున్నారు. దీంతో జగిత్యాల నియోజక వర్గం నుండి పోటి చేయడం లేదు. ఈ ఐదు నియోజకవర్గాల్లో పోటీ చేస్తుండగా జగిత్యాల నియోజకవర్గంలో మాత్రం గల్ఫ్ జెఎసి నాయకులు పోటీ చేయడం లేదు.

గల్ఫ్ దేశాలు వెళ్లిన కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతోపాటు ప్రమాదవశాత్తు మృతి చెందగా గల్ఫ్ దేశాలలో జైలులో శిక్ష అనుభవిస్తున్నా అనేక గల్ఫ్ కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి సహాయాలు చేయకపోవడంతో తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని, ఈ బాధిత కుటుంబాలు అసెంబ్లీ ఎన్నికల్లో నిలుచున్న గల్ఫ్ జెఎసి నాయకులకు మద్దతు తెలిపి, ఓట్లు వేసి గెలిపిస్తారని నమ్మకంతో పోటీ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలోని గల్ఫ్ బాధితులు మాకు మద్దతు తెలిపి మా విజయానికి కృషి చేస్తారని ఎంతో ఆశాభావంతో ఉన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గల్ఫ్ జెఎసి నాయకుల ప్రయత్నాలు, ఎంత వరకు విజయవంతం అవుతాయో వేచి చూడాలి.

**గల్ఫ్ కార్మికుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వం**

**కిరణ్‌కుమార్ పిచార్ ఈటిసిఎ**

**(ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు)**

**వరదవెల్లి గ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా**


మూడు దశాబ్దాలుగా ఎన్నో ఎన్నికలు చూస్తున్నామని, నాటి పాలకుల నుండి నేటి పాలకుల వరకు ప్రజలను వాడుకుంటున్నారు తప్పా ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. 2009 నుండి తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఎంతో డబ్బు ఖర్చు పెట్టుకున్నామని, 2011లో ఈటిసిఎ సంస్థ ఏర్పాటు చేసి, గల్ఫ్ దేశాల కార్మికుల సమస్యల కోసం ఎంతగానో పోరాడమని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే అన్ని రకాల గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని, బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు పరిపాలించినా గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తెలంగాణ ఉద్యమంలో కేరళ రాష్ట్రం వలే ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికి నెరవేర్చక పోవడంతోనే గల్ఫ్ జెఎసి నాయకులు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గల్ఫ్ బాధితులుతో పాటు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపి, గల్ఫ్ జెఎసి అభ్యర్ధులకు మద్దతు తెలిపి గెలిపించాలని పేర్కొన్నారు.



# ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణను పారదర్శకంగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సిఎన్. శ్రీధరకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మొక్కను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం పని తీరును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎన్నికల సాధారణ పరిశీలకులకు వివరించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సివిజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ రిజిస్టర్‌లను, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్ బృందాల లైవ్ స్ట్రీమింగ్‌ను పరిశీలించి, కంట్రోల్ రూం పని తీరును అభినందించారు. సామాజిక మాధ్యమాలలో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియా సెల్ యాక్టివ్‌గా పని చేస్తుందని, ఇదే స్పూర్తి కొనసాగించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్ ఛానల్‌లో వచ్చే రాజకీయ ప్రకటనలు, రాజకీయ ప్రచారాల వివరాలను



ఎప్పటికప్పుడు రికార్డ్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి బి. రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కౌంటింగ్ కొరకు ఏర్పాట్లను చెయ్యాలి

మొదటి పేజి తురువాయి..



గురువారం కరీంనగర్ ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొరకు చేపట్టిన ఏర్పాట్లను సిపి అభిషేక్ మొహంతితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలు, ఇతర ఏర్పాట్లు పరిశీలిస్తూ, నవంబర్ 30న పోలింగ్ పూర్తి చేసుకొని, డిసెంబర్ 3న నిర్వహించనున్న కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చోప్పదండి నియోజకవర్గాల కౌంటింగ్ కొరకు ముందుగానే ఎర్పాట్లను సమీక్షించుకోవాలని, ప్రతి నియోజకవర్గానికి చెందిన ఎంట్రి, ఎగ్జిట్‌లను వేరువేరుగా ఉండాలని, కౌంటింగ్ కేంద్రంలో సిసి కెమెరాలు ఎర్పాటు చేయాలని, గత ఎన్నికలలో అనుభవాల దృష్యా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సిపి, డిఈఓలు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎసిపి ప్రతాప్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు గ్రామాలు, పట్టణాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫ్యాన్, రెలింగ్ తి సహా ర్యాంపులు, తదితర సౌకర్యాలు, వసతులు కల్పించాలని అన్నారు. గ్రామాల్లో పంచాయతీ, పట్టణాల్లో మున్సిపల్ వర్కర్‌లతో ఏర్పాట్లు చేయించాలని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్‌లు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనులు పూర్తిచేసి పోలింగ్ నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళా, యువత, దివ్యాంగులకు ప్రత్యేకించిన పోలింగ్ కేంద్రాల్లో వసతులతో పాటు అందంగా, అవసరమైన పనులు చేపట్టి తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా ఆశీర్వదించండి

**వారసంతలో జీవన్‌రెడ్డి ప్రచారం**

**చిరు వ్యాపారులకు అండగా ఉంటామని జీవన్‌రెడ్డి హామీ**

**మా ఓటు మీకే సారు అంటూ జీవన్‌రెడ్డికి చిరు వ్యాపారుల భరోసా**

**తమ ఓటు కాంగ్రెస్‌కే నంటు పలువురి హామీ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చిరు వ్యాపారులు ఆర్థికంగా లాభం చేకూర్చేందుకు అంగడి చిట్టి రద్దు చేయించామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి చిరు వ్యాపారులను అభ్యర్థించారు. జగిత్యాల పట్టణంలో గురువారం వారసంతలో జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు. అంగడి చిట్టి రద్దు చేశామని, తోపుడు బండ్ల వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా అండగా ఉంటామని జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.



## మార్కాండేయ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ మార్కాండేయ దేవాలయంలో నామినేషన్ సందర్బంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ ఎమ్మెల్సీ ఎల్.రమణ,పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట్ గ్రామంలో వెంకటేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట జెడ్పి ఛైర్మన్ దావ వసంతసురేష్ ఉన్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు



**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ధర్మపురి నియోజకవర్గంలో గురువారం మంత్రి,బిఆర్ఎస్ పార్టీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ వేస్తున్న సందర్బంగా ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

## ఆశీర్వదించండి... మరింత అభివృద్ధి చేస్తా

**- మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్**

**ముత్తారం, ప్రభాతవార్త.**
గతంలో ఒకసారి ఎమ్మెల్యేగా, ప్రస్తుతం పెద్దపల్లి జడ్పి ఛైర్మన్‌గా మంథని నియోజక వర్గంలో ఎంతో అభివృద్ధి చేసానని, మరోసారి ఆశీర్వదించి, గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. గురువారం ఆయన ముత్తారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా ముత్తారంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం వాడవాడనా తిరుగుతూ ప్రజలను కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేశనపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించి, ప్రజలతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే సిఎం కెసిఆర్‌తో మాట్లాడి వెయ్యి కోట్లతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటిచ్చారని, ప్రజల ఆశీర్వాదంతోటే తాను గెలిచిన మంథనిని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పీటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, మాజీ ఎంపిపి రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు




**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి యువజన నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజక స్వతంత్ర అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు ఈసారి నన్ను ఆశీర్వదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం మల్లాపూర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ యార్డులో వరి కొనుగోలు కేంద్రంను డిసిఒ జగిత్యాల మాదాసు సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ మేరకు డిసిఒ మాట్లాడుతూ రైతులు ధాన్యంను ప్యాడ్ క్లీనర్ల ద్వారా శుద్ధి చేసుకోవాలన్నారు. ఆరబెట్టిన ధాన్యంను మా త్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి సెక్రటరి నిరతి సురేంధర్, పిఎసిఎస్ మల్లాపూర్ సెక్రటరి పాదం భూమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి...కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు

**నియోజకవర్గంలో ఆధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయని అభివృద్ధి కోరుట్ల నియోజకవర్గంలో ఆధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం సమక్షంలో మెట్‌పల్లి పట్టణ సింగిల్ విండో డైరెక్టర్ గాజరాజరెడ్డి, 100 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ ్యర్థి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈమేరకు జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సహకారంతో ఎన్నికల్లో గెలిచి కోరుట్ల నియోజకవర్గంలో ఖచ్చితంగా కాం గ్రెస్ జెండా ఎగురవేస్తానని తెలిపారు. అలాగే కాంగ్రెస్‌కు మద్దతుగా గతంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారు తిరిగి సొంతగూటికి వచ్చి సహకరించవలసిందిగా కోరారు. ఈ కార ్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూదరి నర్సాగౌడ్, సుతారి బాలరాజు, లింగారెడ్డి, లక్ష్మయ్య, అంజయ్య, గొల్ల రాజగంగారాంరెడ్డి, ఎర్రన్న, నాగేష్, మారుతి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లక్ష్మణ్, కొమొరెడ్డి లింగారెడ్డి, ఆఫీజ్, పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## మద్యం పట్టివేత.. వ్యక్తిపై కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**
మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన మోతే రవి 11వేల విలువ గల 11 మద్యం ఫుల్ బాటిల్ ను అనుమతి లేకుండా వీణవంక మండలం చల్లూరు నుండి తీసుకుపోతుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఆ మద్యం ను స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

## బిఆర్ఎస్ ఎస్సీ సెల్ కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం

**కోటిలింగాల కోటేశ్వర స్వామికి అర్చన పూజ**



**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి మన ప్రియతమ నాయకులు కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నామినేషన్ వేస్తున్న సందర్బంగా ఆయన భారీ మెజార్టీతో గెలుపొందాలని ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం తరపున కోటిలింగాల శివాలయంలో అర్చన,పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం,గౌరి చిరంజీవి,గంధం రవి,ముంజ మొగిలి పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ ఛైర్మన్ భోగ శ్రావణి మామ బిఆర్ఎస్‌లో చేరిక



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ మాజీ మున్సిపల్ ఛైర్మన్ భోగ శ్రావణిప్రవీణ్ చిన్న మామ కుటుంబ సభ్యులు (భోగ వెంకటేశ్వర్ తమ్ముడు),భోగ సత్యనారాయణ,భోగ సుజాత కుటుంబ సభ్యులు భోగ శ్రావణిప్రవీణ్ చేస్తున్న అరాచకాలకు,అక్రమాలను దాడులకు వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నాయకులు క్యాదాసు నాగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమక్షంలో టవర్ వద్ద బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో భోగ గంగాధర్(జిఆర్) చెట్‌పల్లి సుధాకర్,అడెపు సత్యం,తొలిప్రేమ శ్రీనివాస్,రాగుల రాజు,ఉన్నారు.చీ

## నామినేషన్ వేసిన మంచుకొండ వాసి మంద

**రఘునాథపాలెం, ప్రభాతవార్త నవంబర్ 9:**
ఖమ్మంజిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన జిల్లా యస్‌సి, యస్టి, బిసి, మైనారిటి పాస్టర్స్ ఫెలోషిప్ మంద సంజీవరాలు గురువారం నామినేషన్ వేశారు. భారీ ర్యాలీతో వరంగల్ క్రాస్‌రోడ్ నుండి కోలాట నృత్యాలు భారీ బైక్ ర్యాలీతో యస్‌సి, యస్టి, బిసి, మైనారిటి పెద్దల సమక్షంలో నామినేషన్ కేంద్రానికి వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామపత్రాలు సమర్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30వ తేదీన జరుగనున్న పోలింగును దృష్టిలో పెట్టుకొని సంజీవరావును రాష్ట్ర కమిటి ఎంపిక చేసింది. ఈ మేరకు క్రైస్తవులందరు నియోజకవర్గ దైవజనుల సహకారంతో పెద్ద ఎత్తున స్వాగతించి ఆయనకు మద్దతు పలికారు.

## 9వ వార్డులో సంజయ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల బీఆర్ఎస పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గెలుపు కోసం పట్టణంలోని 9వ వార్డులో సంజయ్‌కుమార్ సతీమణి కల్వకుంట్ల దీప్తి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని, కోరుట్లలో చేయబోయే అభివృద్ధిని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్జీతో గెలుపించి అసెంబ్లీకి పంపాలన్నారు. కోరుట్ల నియోజకవర్గ ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందకు నడుపుతున్నారని, సంజయ్‌కుమార్ సైతం తెలంగాణ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కౌన్సిలర్స్ పోగుల ఉమారాణి, ఆడెపు కమల, బట్టు రాధిక, యాటం పద్మ, బలిజ పద్మ, కోఆప ్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో బీజేపీ ప్రచారం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని 22 వార్డులో వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్ ఆధ్వర్యంలో గడప గడపకు అరవింద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ కమలం పువ్వుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపించాలని కోరుతూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో చెట్లపల్లి సాగర్, గోనెల రాజశేఖర్, గజ్జి రంజిత్, సాయిపటేల్, సంతోష్, అశోక్, అజయ్, రాజు, చింటూ, వినయ్, ప్రేమ్, నవీన్‌కుమార్, మణిదీప్, పద్మరాణి, పూర్ణిమ, మమత, గాయత్రి, సుమశ్రీ, లత, సుజాత, లావణ్య, విజయ, లత, ప్రియాంక, లావణ్య, పద్మ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజు 10నామినేషన్‌లు దాఖలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా 7వ రోజు 10నామినేషన్‌లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి రాజేశ్వర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి జువ్వాడి నర్సింగరావు 1, మన తెలంగాణ రాష్ట్ర సమితి నుండి పోతు నాగార్జున్ 1, స్వతంత్ర అభ్యర్థిగా కొండ చంద్రమాణిక్యం 2, స్వతంత్ర అభ్యర్థిగా మానుక ప్రవీణ్‌కుమార్ 1, బహుజన ముక్తి పార్టీ నుండి దయ్య రఘువీర్‌కుమార్ 1, ఆల్ ఇండియా ఫార్వర్ బ్లాక్ నుండి చెన్నమనేని శ్రీనివాస్‌రావు 1, స్వతంత్ర అభ్యర్థిగా ముత్యం రఘు, 1, బహుజన సమాజ్ పార్టీ నిషాంత్‌కుమార్ కార్తికేయ 1, ఉత్తర్ రాష్ట్ర తెలంగాణ పార్టీ దండు ధనుంజయ్ 1, స్వతంత్ర అభ్యర్థిగా వేముల విక్రమ్‌రెడ్డి 1నామినేషన్‌లతో మొత్తం 10నామినేషన్‌లు దాఖలు అయినట్లు వివరించారు. నామినేషన్‌కు 10వ తేది చివరి తేది అని పోటీ చేసే అభ్యర్థులు గుర్తుంచుకోవాలన్నారు.




## హుస్నాబాద్ గడ్డపై మూడోసారి ఎగరబోతున్న గులాబీ జెండా

### వొడితల సతీష్ బాబు తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఇంద్రనీల్



**సైదాపూర్, ప్రభాత వార్త:**

హుస్నాబాద్ గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగరబోతున్నదని వొడితల సతీష్ బాబు తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఇంద్రనీల్ పేర్కొన్నాడు. గురువారం సైదాపూర్ మండలం పలు గ్రామాల్లో సైదాపూర్ మండల అధ్యక్షుడు సోమారం రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన బూత్ కమిటి సమావేశాలలో వొడితల సతీష్ బాబు తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఇంద్రనీల్ పాల్గొని బిఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసే విధంగా బూత్ కమిటి సభ్యులందరూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన పలు సంక్షేమ పథకాలను, కేసీఆర్ ప్రకటించిన 2023 బిఆర్ఎస్ మేనిఫెస్టో లో అంశాలను ప్రజలకు వివరించి ప్రతిపక్ష పార్టీ ప్రలోభాలకు ప్రజలు గురికాకుండా చూడాలని, అందరం కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా సైదాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల కార్యకర్తలు, 25 మంది బిఆర్ఎస్ యువ నాయకుడు ఇంద్రనీల్ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎగ్లాస్‌పూర్ గ్రామంలో అధికార పార్టీ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి ఆధ్వర్యంలో 15 మంది ఇతర పార్టీల కార్యకర్తలకు యువ నాయకుడు ఇంద్రనీల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమలో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ బాబు మేనమామ వేముగంటి భాస్కర్ రావు, రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి, బిల్లా వెంకట రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు చందా శ్రీనివాస్, శిరీష ముకుంద రెడ్డి, యుగేందర్ రెడ్డి, కొత్త రాజిరెడ్డి, కాయిత రాములు, అబిడి పద్మ రవీందర్ రెడ్డి, ఆవునూరు పాపయ్య, ఉప సర్పంచులు, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఎదురుదెబ్బ

### కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు.. ఆహ్వానిస్తున్న విజ్జన్న

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం కనగర్తి, గుండ్లపల్లి, మడక గ్రామాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులతో పాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కనపర్తి గ్రామానికి చెందిన నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి ( నీటి సంఘం మాజీ చైర్మన్), వీర్ల రవీందర్ (మాజీ నీటి సంఘం చైర్మన్ బిజెపి), కందునూరి సురేందర్ (మాజీ వార్డు సభ్యులు), మ్యాక శ్రీనివాస్ ( మాజీ వార్డు సభ్యులు), గాండ్ల సత్యనారాయణ (మాజీ వార్డు సభ్యులు), కలవేని శ్రీధర్, ప్రసాద్, శ్రీనివాస్, అశోక్, రామయ్య, శ్రీనివాస్, రాజ్‌వీర్, శ్రీనివాస్, జంపన్న, కుమార్, కాల్వ ఈశ్వర్, మల్లయ్య, మధుకర్, రాకేష్, మొండయ్య, గణేష్, సోను, వినయ్, రాజేశం, రాజయ్య, కుమార్, ఐలయ్య, సురేష్, చంద్రయ్య, శంకరయ్య, కనుకయ్య, కొట్టే కనుకయ్య, రాజయ్య, తిరుమల్, కనుకయ్య, రాజయ్య, నగేష్, లక్ష్మీరాజం, సమ్మయ్య, రాజయ్య, ఈసుబు, కుమార్, ప్రసాద్, సాయి కుమార్, వెంకటేష్, అజయ్, వంశీ, స్వస్తిక్, రేవంత్, వెంకటేష్ (బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు), వెంకట్ రెడ్డి, వెంకటయ్య, అలాగే గుండ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్, మడక గ్రామానికి చెందిన బిఎస్‌పి పార్టీ నాయకులు నేదూరి రాజయ్య (ముదిరాజ్ సంఘం అధ్యక్షులు), నేదురి రాజు, భరత్, రాకేష్, ఉమా శంకర్, సంపత్ లతో పాటు పలువురు పెద్దపల్లిలో విజ్జన్న గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ముద్దమల్ల రమేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ ఇంటింట ప్రచారం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పథకాలను వివరించారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందమని కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, గుగ్గిళ్ళ ప్రియాంకసురేష్, అయా గ్రామాల సర్పంచులు మల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, అంజయ్య, పీఎసీఎస్ చైర్మెన్లు అదిరెడ్డి, జగన్‌మోహన్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాజఫా గడప గడపకు ప్రచారం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో హన్‌మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి భాజఫా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల అవగహణ చేసి పువ్వు గుర్తుకు ఓటు వేసి భాజఫా అభ్యర్థి ధర్మపురి అరవిందుని గెలించాలన్నారు ఈ కార్యక్రమంలో జెఎన్ వెంకట్, అంబల్ల సూదర్శన్, యూసుఫ్‌నగర్ గుగ్గిళ్ళ తుకారంగౌడ్, కారంగుల మల్లారెడ్డి, రాజేంధర్, శరత్, కిషన్, వెంకటేష్, నరేష్, దినేష్, రవితేజ, పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు సత్వరం పరిష్కరించాలి

**ఓదెల, ప్రభాత వార్త:**

విద్యుత్ సమస్యలు సత్వరం పరిష్కరించాలని చైర్మన్ ఎన్‌వి వేణుగోపాల చారి తెలిపారు. గురువారం ఓదెల మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార సదస్సులో ఆపరేషన్ సబ్ డివిజన్, కాల్వశ్రీరాంపూర్ ఇందులో భాగంగా వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన సదస్సుకు వచ్చిన చైర్మన్ ఎన్‌వి వేణుగోపాల్ చారికి పూలగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారులు పాల్గొని పొలాల్లో మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు తీసి రహదారుల గుండా వేయాలని, లూజ్ పళ్ళు వేయాలని, ఇండ్లపై లెవెన్ కెవి, ఎల్టి లైవ్ వైర్లను తొలగించాలని, పలు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని విద్యుత్ వినియోగదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... విద్యుత్ వినియోగదారుల సమస్యలు చాలా తక్కువ ఉన్నాయని, అప్లికేషన్ పెట్టిన వినియోగదారులు సత్వర డబ్బులు చెల్లించగానే ఆలస్యం చేయకుండా వీటి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సుదర్శన్, డిఈ తిరుపతి, ఫైనాన్షియల్ నెంబర్ ఆర్. చరణ్ దాస్, ఇండిపెండెంట్ నెంబర్ ఎన్. నరేందర్, ఏఈలు మోహన్ నాయక్, రాజమల్లు, శ్రీనివాస్ లతో పాటు విద్యుత్ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.



# జగిత్యాల ప్రజల రుణం తీర్చుకోలేనిది

**30 ఏండ్లలో జరుగని అభివృద్ధిని మూడేండ్లలో చేసి చూపినం**
**మరోసారి అవకాశం ఇవ్వండి అద్భుతంగా తీర్చిదిద్దుతా**
**బిజెపివి విద్వేశ రాజకీయాలు**
**ఇప్పుడున్నది నాటి బిజెపి కాదు**
**సంస్కారం,విలువలు,ఓపికలేని పార్టీ**
**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**
**అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**
**తరలివచ్చిన వేలాదిమంది అభిమానులు**
**గులాబి సంద్రంగా మారిన జగిత్యాల పట్టణం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని,తొలిసారి ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ జగిత్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని,మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి.జగిత్యాల పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ గురువారం భారీ ర్యాలీతో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.తొలుత ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి రాజేశంగౌడ్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి సాదాసీదాగా మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి రిటర్నింగ్ ఆఫీస్ అయిన ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలుచేసి పార్టీ కార్యాలయానికి తిరిగివచ్చారు.జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భారీ జనసందోహంతో మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు.మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బైపాస్‌రోడ్డులోని దేవిశ్రీ గార్డెన్ ముందు నుండి మార్కండేయ ఆలయం వద్ద గల యావర్‌రోడ్డుకు ,అక్కడి నుండి కొత్త బస్టాండ్ రస్తా,టవర్ సర్కిల్,మోచీ బజార్ నుండి పాత బస్టాండ్,తహసీల్ చౌరస్తా మీదుగా తిరిగి పార్టీ కార్యాలయం వరకు బారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత ప్రోద్బలంతో రాజకీయాల్లోకి వచ్చానని,నేత్ర వైద్యునిగా ప్రజలకు చేసిన సేవను గుర్తించి 2014లో కెసిఆర్ జగిత్యాల టికెట్ ఇచ్చారని,తొలిసారి ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ఉన్నానని,దీనికి గాను ప్రజలు తనను గుండెల్లో పెట్టుకుని 2018లో బారీమెజార్టీతో గెలిపించారన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తొలి రెండేళ్లలో కరోనా మహమ్మారి వల్ల ఆశించినంతగా పనులు సాగలేదని,గడిచిన మూడేళ్లలో 30 సంవత్సరాల్లో కాని అభివృద్ధిని జగిత్యాల నియోజకవర్గంలో చేసి చూపించానన్నారు.ఇంగ్లీష్ మీడియంలో బోధన చేశామని,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందించామని,పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే 100 పడకల మాతాశిశు ఆసుపత్రిని,మెడికల్ కళాశాలను 650 పడకల మల్టిస్పెషాలిటీ గల మెడికల్ కళాశాల అనుబంధ ఆసుపత్రిని తీసుకువచ్చామన్నారు.పట్టణంలోని రోడ్ల అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్‌ను అమర్చామని,పార్కులు,ఓపెన్ జిమ్ములు,చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఉయ్యాల,జంపాలలు ఊగేలా పార్కులను సైతం అభివృద్ధి చేశామన్నారు.జగిత్యాల పట్టణంలో 20 వేల మంది జనాభాకు గూడు కల్పించానని,దీంతో నా జన్మ ధన్యమైందన్నారు.నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,అధికారుల సహకారంతో స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశంలోని 751 జిల్లాలో జగిత్యాల రెండో స్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వమే అవార్డు ఇచ్చిందన్నారు.ఇలా మనం చేసిన అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం డిల్లీలో అవార్డులు ఇస్తూనే గల్లీలో లొల్లి చేస్తుందన్నారు.మాట్లాడితే పచ్చి అబద్దాలతో బిజెపి నాయకులు నానాటికి దిగజారి పోతున్నారన్నారు.నేడు ఉన్న బిజెపి నాటి బిజెపి ఎంతో విలువలతో,సంస్కారం,సంస్కృతి,సాంప్రదాయాల ం కలిగి ఉండేదని,నేడు ఉన్న బిజెపికి విలువలు కానీ,సంస్కారం,సంస్కృతి సంప్రదాయాలు విడనాడి ఓపికలేని బిజెపిగా మారిందన్నారు.2018లో ఓటమి చెందిన జీవన్‌రెడ్డి ప్రశ్నించేందుకే ఉన్నా ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడితే గెలిపించారని,మరి ప్రశ్నించేందుకు చివరి దశలో ఉన్న ఆయనకు ఈ సమయంలో పోటీ ఎందుకో అని ఎద్దేవా చేశారు.జగిత్యాల నియోజకవర్గం నా కుటుంబమని,ప్రజలే నా కుటుంబీకులని చివరి వరకు నియోజకవర్గ అభ్యున్నతికే పాటు పడుతానని,ఒక్కసారి గెలిచినందుకే ఇంత అభివృద్ధి చేశానని,మరోసారి అవకాశమిస్తే జగిత్యాలను మరింతా అభివృద్ధి చేస్తానని,కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో రెండోసారి గెలిపించాలని కోరారు.ఈ ర్యాలీలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకుల కార్యకర్తలు మహిళలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.





## జగిత్యాల వార్త



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన ఇటిక్యాల గ్రామ సేవా సమితి అధ్యక్షులు కంటె విష్ణు,బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యాక్షులు అంకతి శ్రీను,బొమ్మన గోపి,ఒరగంటి రాజేంధర్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొమ్ముల రాధ ఆదిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మారంపెల్లి గంగాధర్,మాజీ ఎంపిటిసి వేముల సింధూజమురళి,మాజీ ఉప సర్పంచ్ శ్రీను,జిల్లా వార్డు సభ్యుల అధ్యక్షులు జలేంధర్,ఒరగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిందు హక్కుల పోరాట సమితి మద్దతు సంజయ్‌కే



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి తమ సంపూర్ణ మద్దతును బిఆర్ఎస్ జగిత్యాల అభ్యర్థి డా.సంజయ్ కుమార్‌కు ప్రకటించారు.గురువారం డా.సంజయ్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం మధు తమ మద్దతును ప్రకటించారు.ఇదే విషయమై మీడియాకు ప్రకటన విడుదల చేశారు.జగిత్యాల నియోజకవర్గంలోని చిందు కులస్తులందరు బిఆర్ఎస్‌కు తమ మద్దతును అందించాలని మధు కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల అధ్యక్షులు గడ్డం అంజయ్య,మండల కోశాధికారి గడ్డం శంకర్,మండల ఉపాధ్యాక్షులు వైకుంఠం,సాంస్కృతిక శాఖ అధ్యక్షులు గడ్డం విష్ణు,అంజయ్య,నరేష్‌తో పాటు పలువురు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ బాలె లతశంకర్ ఆధ్వర్యంలో 11వ వార్డుకి చెందిన కాంగ్రెస్ నాయకులు శంకర్,సందీప్,షాకీర్,ప్రేమ్‌సాగర్ తదితరులు బిఆర్ఎస్‌పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రదాన కార్యదర్శి ఆనందరావు,పట్టణ ఉపాధ్యాక్షులు తాజుద్దీన్,నాయకులు అమీర్ జాకీర్,శ్రీనివాస్,నక్క లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా సెర్ప్ మార్కెటింగ్ డిపియం మల్లేశం జగిత్యాల అర్బన్ మండలం గోపాల్‌రావుపేట,రూరల్ మండలం పొలాస, గుల్లపేట, తక్కల్లపెల్లి, కల్లెడ సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలకు సంబంధించి ఆరబెట్టాలని అప్పుడే నిర్దేశించిన తేమ శాతం వస్తుందని,తప్ప తాలు లేకుండా కేంద్రంలో ఉన్న ప్యాడి క్లీనర్ ద్వారా జల్లెడ పట్టించాలని,అలాగే ఆధార్‌కార్డు,పట్టా పాస్‌బుక్,బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు కేంద్రం నిర్వాహకులకు తప్పనిసరిగా ఇచ్చి కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.అలాగే కేంద్రంలో మౌళిక వసతుల కల్పన,పుస్తకాల నిర్వహణ,తేమ తదితర అంశాలను పరిశీలించడం జరిగింది.వారితో జిల్లా సెర్ప్ ఫైనాన్స్ డిపియం విజయ భారతి,మండల ఎపియం,వి.గంగాధర్,సిసిలు విద్యాసాగర్,మంగ,విఓఏలు కమిటీ సభ్యులు,రైతులు ఉన్నారు.

## రాఘవపట్నంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012-13 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా గురువారం నిర్వహించారు.10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా దశాబ్ది కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.విద్యార్థులు తమకు విద్యబుద్దులు నేర్పి పాఠాలు చెప్పిన గురువులకు పాదాభివందనాలు చేసిన అనంతరం సన్మానం చేసి జ్ఞాపికలు బహుకరించారు.ఈ సందర్బంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గురువుల మార్గదర్శనం తమకు ఎంతో విలువైన ఆస్తి అని పేర్కొన్నారు.ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.సమావేశానికి అప్పటి హెడ్‌మాస్టర్ రమణారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ చాలాకాలం తర్వాత విద్యార్థులు ఇలా కలుసుకొని గురువులను ఆహ్వానించడం మంచి సంప్రదాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు రమణరెడ్డి, సత్యనారాయణ, హరికృష్ణ, సురేష్, వెంకట రమణ,విద్యాసాగర్,రమాదేవి,మేడం లక్ష్మినారాయణ, ప్రవీణ్, అరుణ్, రవీంధర్,రమేష్‌లు,విద్యార్థులు పాల్గొన్నారు.



# మాదిగ విశ్వరూప మహాసభను జయపద్రం చేయండి



సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండల కేంద్రలోని పాత బస్టాండ్ సమీపంలో గురువారం ఉదయం ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం కరపత్రాలను ఆవిష్కరణ చేస్తూ షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లను ఏబిసిడి లుగా వర్గీకరించి అధిక జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాదిగ విశ్వరూప మహా సభ కరపత్రాలను సైదాపూర్ మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ గత 30 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉందని కావున రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ మహసభకు సైదాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో మాదిగలు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట రాజం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎలబోతారం మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్, రుద్రారపు రవితేజ, మోరే సతీష్, మిట్టపల్లి కృష్ణయ్య, అంబాల సంపత్, గాదేపాక కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

# ఓదెల మల్లన్న కు ప్రత్యేక పూజలు చేసిన సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్, పార్టీ ఇంచార్జీ సర్ధార్ రవీందర్ సింగ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎలక్షన్ లో సిఎం కేసీఆర్ 3వ సారి గెలవాలని అదే విధంగా పెద్దపల్లి ఎమ్మెల్యే గా దాసరి మనోహర్ రెడ్డి విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రవీందర్ సింగ్ కు కండువా వేసి సన్మానం చేసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి అందాయని దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, పెద్దపల్లి ప్రజలు దాసరిని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, ఓదెల మల్లిఖార్జున స్వామి, ఆలయ డైరెక్టర్, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, క్రాంతి, రాజకొమురయ్య, శివ, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో అట్టహాసంగా బిఆర్ఎస్ నామినేషన్ ర్యాలీ

**ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు సింగరేణి స్టేడియంలో ఘన స్వాగతం**

**పాల్గొన్న ప్రభుత్వ విప్, పోలీస్ హౌసింగ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ**

**వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు**

**చందరన్న గెలుపు ఖాయమంటూ... పట్టణ వీధులలో భారీగా పాల్గొన్న ప్రజలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.


రామగుండం నియోజక వర్గంలో గురువారం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అట్టహాసంగా నామినేషన్ ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు మద్ధతుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ భాను ప్రసాద్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, మాజీ ఎమ్మెల్సీ, రామగుండం నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. గోదావరిఖని చరిత్రలో ఇంతకు ముందు ఎప్పుడు జరగని విధంగా వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్యంగా ప్రజలు కూడా దాదాపు గ్రామాల నుంచి, రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలోని కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషంగా ప్రజలను ఓటర్లు ఆకర్షించిందని చెప్పవచ్చు. మరోమాటలో చెప్పాలంటే విజయోత్సవ శోభాయాత్రను తలపించిన కోరుకంటి నామినేషన్ ర్యాలీ అనవచ్చునని పలువురు భావిస్తున్నారు. వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు గులాబీమయమైన ప్రధాన రహదారులు నామినేషన్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజక వర్గ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం నిర్వహించిన ర్యాలీ వియోత్సవ శోభాయాత్రను తలపించచింది. తిలక్ నగర్ డౌన్‌లోని ఆయన ఇంటి నుంచి మొదలు కొని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం, లక్ష్మినగర్, ఖని ప్రధాన చౌరస్తా, మున్సిపల్ టి జంక్షన్ వరకు ప్రధాన రహాదారులన్ని రెప రెప్పలాడుతున్న జెండాలతో గులాబీమయం అయ్యాయి. చౌరస్తా నుంచి ఎటూచూసినా నలువైపులా కనుచూపు మేర కార్యకర్తలు, జనంతో కిక్కిరిసిపోయాయి. ముందుగా తన నామినేషన్‌ను పురస్కరించుకొని స్టేడియం పక్కనున్న జయదుర్గాదేవి ఆలయంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతులతోపాటు జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, సుందిల్లలోని శ్రీలక్ష్మినర్సింహ దేవాలయంలో, గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాయలయం ప్రాంగణంలోని శివాలయం, అయ్యప్ప దేవాలయం, పవర్ హౌస్ కాలనీలోని కాశీ విశ్వేశ్వరాలయం, 37వ డివిజన్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో చందర్ ప్రత్యేక పూజలు చేశారు. తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్నారు. తిలక్ నగర్ డౌన్‌లోని తన ఇంటి నుంచి వేలాది జనసమూహం మధ్య జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు ప్రత్యేక వాహనంలో ర్యాలీగా తరలి వెళ్లారు. అడుగడుగునా మహిళలు మంగళహారలతో పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం సర్వమత ప్రార్థనలు చేశారు. సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం ఆయన చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. గాంధీ విగ్రహానికి, మున్సిపల్ టి జంక్షన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎన్టీపీసీ టిటిఎస్‌లోని నామినేషన్ కేంద్రానికి తరలి వెళ్లారు. మొత్తానిక బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ నామినేషన్ ర్యాలీ విజయోత్సవ శోభాయాత్రను తలపించింది.



# బిజెపిలో చేరిన మెట్‌పల్లి పద్మశాలి గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

సీనియర్ న్యాయవాది, మెట్‌పల్లి పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు వడ్డేపల్లి శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీలో నిజామాబాద్ ఎంపి, కోరుట్ల నియోజవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అర్వింద్ ధర్మపురి సమక్షంలో బిజెపి పార్టీలో గురువారం చేరారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాస్‌కు ఎంపి అర్వింద్ కండువ కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు అర్వింద్ మాట్లాడుతూ పద్మశాలీలకు చెందిన ఖాదీ బోర్డు విషయంలో జరుగుతున్న అవతవకలను బిజెపి ఆధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించి పద్మశాలీలకు అండగా బిజెపి నిలుస్తుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలనలో అడుగుడగున ఆరాచక పాలనే తప్ప అభివృద్ధి ఏం జరగలేదన్నారు. అభివృద్ధి ఒక్క బిజెపితోనే సాధ్యమని కేంద్రంలో బిజెపి ఏలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అలాగే ఆధికారంలోకి వచ్చి రాష్ట్రంను అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గుంటుక సదాశివ్, నియోజకవర్గ ఇంచార్జి జెఎన్.వెంకట్, సునీతా దేవి, సీనియర్ న్యాయవాది నరేంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రేస్ లో చేరిన వార్డు సభ్యులు



రామగిరి–ప్రభాతవార్త

మండలంలోని ముస్త్యాల గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య ఆద్వర్యంలో ముస్త్యాల వార్డు సభ్యులు పెనుగొండ నర్సయ్య,బెల్లంకొండ కనకయ్య మరియు కొంతమంది ఇతర పార్టీలకు చెందిన నాయకులు శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రేస్ లో చేరారు.తెలంగాణ లోని బడుగు,బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రేస్ తోనే సాద్యం అని,పేద ప్రజలకు కాంగ్రేస్ అండగా ఉంటుందని,ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా నాయకత్వం గొప్పదని భావించి,కాంగ్రేస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రేస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.వీరికి ఏఐసీసీ కార్యదర్శి,మేనిఫెస్టో కమిటి చైర్మన్,మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# బిఫారం అందుకున్న బిఎస్‌పి రామగుండం అభ్యర్థి



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎస్‌పి రామగుండం అభ్యర్థి అంబటి నరేష్ యాదవ్ హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానంద రావు, పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ విజయ్ ఆర్య చేతుల మీదుగా బి ఫారంను గురువారం అందుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు దేవునూరి సంపత్ కుమార్, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ జనరల్ సెక్రటరీ మారపల్లి రవి కుమార్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మధ్యాహ్న భోజన నిర్వహకులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన వంట నిర్వహకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, కాంగ్రెస్ మేనిఫెస్టో రాష్ట్ర కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో వారు కాంగ్రెస్‌లో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి న్యాయం చేస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో నూనెటి రాజమ్మ, వీరవీణ భాగ్య, బాలసాని సారక్క, జక్కుల లక్ష్మి, మల్యాల లక్ష్మి, కలవల అనసూయ, రాజేశ్వరీ తదితరులున్నారు.





# సిరిసిల్లలో జోరుగా నామినేషన్‌లు...

**బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కెటిఆర్**

**కాంగ్రెస్ అభ్యర్థిగా కెకె మహేందర్ రెడ్డి నామినేషన్**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 9, ప్రభాతవార్త :**

సిరిసిల్ల నియోజకవర్గానికి నామినేషన్‌లు జోరుగా నామినేషన్‌లు దాఖలయ్యాయి. గురువారం సిరిసిల్ల ఆర్‌డిఓ కార్యాలయంలో బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్ తన నామినేషన్‌ను దాఖలు చేశారు. పట్టణంలోని నేతన్న, అంబేద్కర్, గాంధీ, కొండా లక్ష్మణ్, సర్దార్ పాపన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రతిపాదకులతో ఆర్‌డిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎలాంటి ర్యాలీ అనుచరులు లేకుండ కెటిఆర్ నామినేషన్ సాదాసీదాగా దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి తన అనుచరులతో ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా రాగుల రాంలు, స్వతంత్ర అభ్యర్థిగా దొనికిని కృష్ణ, ప్రజాబందు పార్టీ అభ్యర్థిగా దోసల చంద్రం, స్వతంత్ర అభ్యర్థిగా రిక్కమల్ల మనోజ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థిగా అన్నారం సాయి కుమార్, దర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా కేసుగాని పరమేవ్వరీ, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పత్తిపాక సురేష్, బిఎస్పీ పార్టీ అభ్యర్థిగా పిట్టల భూమేష్, శివసేన ఉద్దవ్ బాల్‌ఠాక్రే పార్టీ అభ్యర్థిగా గొట్టే గణేష్ తదితరులు నామినేషన్‌లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు మొత్తం 14 మంది అభ్యర్థులు నామినేషన్‌లు వేయగా 23 నామినేషన్ సెట్‌లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల స్వీకరణకు శుక్రవారం గడువు కావడంతో మరికొందరు నామినేషన్‌లు దాఖలు చేయనున్నారు. బిజెపి అభ్యర్థి రాణిరుద్రమ శుక్రవారం నామినేషన్ వేయనున్నారు. రాణి రుద్రమ నామినేషన్ వేసే కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.




# ఆరు గ్యారెంటీలపై గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

**ప్రచారంలో పాల్గొన కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణంలోని పలు వార్డులలో గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. ఒక్కసారి ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మీ కుటుంబానికి, మీ పిల్లల భవిష్యత్ కోసం వేసినట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు



**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ కాంగ్రెస్‌లో గత కొద్ది రోజులుగా భారీగా చేరికల పర్వం కొనసాగుతోంది. గురువారం రాజన్న యూత్ సంబంధించిన 150 మంది యువకులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మద్ది పోచమ్మ వీధి నుంచి గౌడ సంఘం సభ్యులు ఆది సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంఓలకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోందని అన్నారు. వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సాయశక్తుల కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలపై ప్రజల్లోకి వెళ్లి వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని ధీమా ఇచ్చారు.

# మీ బురదను మాకు పూసి మా సెంట్‌ను మీరు లాక్కోకండి

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :**

రాజకీయ విచక్షణ కోల్పోయి గురువారం ఖమ్మంలో సీపీయం కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యుడు బీ.వీ.రాఘవులు మాట్లాడిన వ్యాఖ్యలను సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ .. సీపీఎం బురదను సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపందాకు పూసి, మావొంటికి ఉన్న సెంటర్‌ను తాము రాసుకోవాలనే తాపత్రయంలో భాగంగానే రాఘవులు వ్యాఖ్యలు ఉన్నాయని, దొంగే దొంగ దొంగ అని అరిచిన చందంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి దాకా కాంగ్రెస్‌తో రెండు సీట్ల కోసం బేరమాడి, బతిమిలాడి కాంగ్రెస్ ఒక్కటే సీటు ఇస్తానంటే దానికి నిరసగా ప్రిస్టేజీగా 19 సీట్లకు పోటీ పెట్టిన సీపీయం అపరిహస్య, అవకాశవాద, రాజకీయ తుగడ రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నదేనని, ప్రతి ఎన్నికల్లో ఏదో ఒక బూర్జువా పార్టీతో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగేది సీపీయం పార్టీ అని అన్నారు. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భుజాల మీద మోసి, వారితో సీట్ల బేరం ఆడి, వారు (బీఆర్ఎస్) సీట్లు ఇవ్వకపోతే ఆడిన మాట తప్పాడని, బీజేపీతో బంధం ఉన్నందునే ఇలా మోసం చేశాడని విమర్శించింది సీపీయం, బీఆర్ఎస్, బీజేపీ కూటమికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో మంతనాలు చివరి దాకా ఆడింది సీపీయం అని విమర్శించారు. పొత్తులు కుదరక, నేడు పోటీలో ఉడి నేడు ఎర్రజెండా ఔన్నత్యం, సీపీయం గొప్పదనం అంటూ పొగుడు కోవడం అవకాశవాదం పత్ప మరేమి కాదని అన్నారు. ఖమ్మంలో వారి కార్పొరేటర్లు బీఆర్ఎస్ జిందాబాద్ అని తిరుగుతుంటూ కనీస చర్యలు తీసుకోలేని వారు మా పార్టీని నిందించడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో ఉన్న బిజేపీ ఫాసిజాన్ని, దానికి 'బీ' టీములుగా మారిన బీఆర్ఎస్ , ఎంఐఎంలను , బీఆర్ఎస్ నిరంకుశ, అవినీతికర వైఖరులకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో మా పార్టీతో సహా అనేక పార్టీలు, ప్రజాస్వామిక శక్తులు వారిని ఓడించాలని పిలుపునిచ్చాయని, సీపీయం కూడా ఆ పిలుపులో భాగమైందని, ఈ రోజు ఎవరు ఫాసిస్టు శక్తులను ఓడించగలిగితే వారికి ఓటేయమని అందరూ పిలుపునిచ్చారని, ఈ నేపథ్యంలో సీపీయం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వారి నాయకులు పీ.సుదర్శన్, ఎన్.నాగేశ్వరరావు, మా ప్రతినిధి వర్గానికి కలిసి చర్చించితే స్పష్టంగా ఇదే వైఖరి చెప్తామని, మీరు గెలిచే పరిస్థితి ఉంటే మీకే ఓటేస్తామని అన్నామని, ఈ రాజకీయ వైఖరిని వదిలివేసి, సీపీయంను వదిలి బూర్జువా పార్టీకి ఓటేస్తారా ? అని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో, ప్రజాస్వామిక వాదులు, అనేకమంది ప్రజలు సీపీయం కావాలనే ఇన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని, కేసిఆర్, బీఆర్ఎస్‌తో అవగాహనతోనే బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు చీల్చడానికని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయని, వాటికి సమాదానం చెప్పక, సీపీఐ(ఎంఎల్) ప్రజాపందాను బూర్జువా పార్టీలకు అంటగట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా సీపీయం నేతలు విజ్ఞతతో వామపక్షాల పట్ల వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆవుల వెంకటేశ్వర్లు, జీ.రామయ్య, ఆవుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

# ధూళికట్టలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి**



**ఎలిగేడు, ప్రభాతవార్త :**

పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావును గెలిపించాలని గురువారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమూల్ చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గొల్లె కావేరి భూమేష్, మాజీ జెడ్పిటిసి పర్శారాములుగౌడ్, సర్పంచ్ భూసారపు పర్శారాములుగౌడ్, భూసారపు కొమురయ్యలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవంబర్ 11న ఛలో హైదరాబాద్ విజయవంతానికి మాదిగ, ఉపకులాలు సిద్ధం కావాలి



**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున అంబేద్కర్ విగ్రహం ఆవరణలో విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం నవంబర్ 11న ఛలో హైదరాబాద్ మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున, అన్ని గ్రామాల్లోని మాదిగ, ఉపకులాలు హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శిపెల్లి అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెస్పి జిల్లా కన్వీనర్ అంబాల రాజేందర్, మండల ఇంచార్జీ తాండ్ర శ్రీనివాస్, ఎంఎస్‌పి నాయకులు నేరవాట్ల రామస్వామి, సిరిసిల్ల శంకర్, మల్లారపు శంకర్, మల్లారపు మల్లేష్, మల్లారపు చిన్న మల్లేష్, సాగర్, వివేక్, నవీన్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడులు..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహంచారు. ఈ సందర్భంగా కేకు కోసీ, స్వీట్లు పంపిణి చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అద్యక్షులు పారునంది జలపతి కేతిరెడ్డి దేవేందర్ రెడ్డిగారిని శాలువాతో సన్మానించి, పూల బోకే అందజేసి శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేదునూరి శంకర్, కోయాడ మురళి, గంగిపల్లి సంపత్, దుర్గం అశోక్, నగునూరి వంశి, తూర్పాటీ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటే స్కీములు... బిఆర్ఎస్ అంటే స్కాములు.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** మాట తప్పం.. మడప తిప్పం ఇది కాంగ్రెస్ పార్టీ నైజం, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హస్తం హవా కొనసాగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు ఆరు గ్యారంటీలను వంద రోజులలో చేర్చే విధంగా కృషి చేస్తానని, తన గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు ప్రజలను కోరారు. గురువారం జమ్మికుంట మండలంలోని నగురం, నాగారం, తనుగుల గ్రామాలలో ప్రజా ఆశీర్వాద ర్యాలీలలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ సామాన్య ప్రజల నుండి మొదలు పెడితే ఉద్యోగ, నిరుద్యోగులను సైతం మభ్యపెడుతూ కాలం వెళ్ళదీసి చేతులు దులుపుకుందని తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ అంటే స్కీములు బిఆర్ఎస్ అంటే స్కాములు అని ఇకనైనా ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా అందరూ ఆశీర్వదించాలని ప్రణవ్ బాబు కోరారు. రాష్ట్రంలోని నియంతల పాలన నడుస్తుందని వారి పాలనలో అన్నదాతలు నిండా మునిగారని దానికి నిదర్శనమే మానేరులో నిర్మించిన నాసిరకమైన చెక్ డ్యామ్ అని అన్నారు. రైతులకు రెండు పంటలకు సరిపడా నీటి నిల్వ కోసం నిర్మించిన చెక్ డ్యామ్‌లు మానేరులో కొంచెం వరద తాకిడికే చెల్ల చెదురైపోయి అన్నదాతకు చాలా నష్టం కలిగించాయి అని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించినట్లయితే రైతన్నల సంక్షేమం కోసం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని దానికి తగిన ప్రణాళికలు కాంగ్రెస్ పార్టీ రూపొందించిందని ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు ప్రణవ్ బాబు విన్నవించారు.

**మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...** మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మహిళలు సుభిక్షంగా ఉంటేనే ఇల్లు చక్కదిద్దుతుందని తద్వారా గ్రామం, రాష్ట్రంతో పాటు దేశం కూడా సుభిక్షంగా ఉంటుందని మహిళా




సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా మహిళలకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెల నెల రూ. 2500 అకౌంట్ లో జమ చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం చేసే విధంగా అవకాశం కల్పించామని, మహిళలు అరిగోస పడకుండా ఉండటానికి రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను కూడా అందించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. మహిళలు ఆనందంగా ఉంటే అన్ని రంగాలలో ముందుకు వెళ్తారని, మహిళా మూర్తులంతా ఏకమై మీ బిడ్డ లాంటి నన్ను ఆశీర్వదించాలని, మహిళా మణులను కోరారు. నియోజకవర్గంలోని యువతకు ప్రతి మండలానికి ఒక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసి యువత నైపుణ్యాభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, కసబోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించిన ఎన్నికల పరిశీలకుడు




**మంథని - ప్రభాతవార్త:** మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని గురువారం ఎన్నికల పరిశీలకులు సిఎస్ శ్రీధర్ ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్, మంథని తాహసీల్దార్ రాజయ్య, మీడియా సెల్ నోడల్ అధికారి తూము రవిందర్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదిస్తారు

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ ఏర్పడక ముందు రాష్ట్రం అంధకారంలో ఉండేదని,రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ప్రజలు తిరిగి తమను ఆశీర్వదిస్తారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బారాసా పార్టీ తరఫున గురువారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం పెద్దపల్లి ఎంపి వెంకటేష్‌నేతకానితో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తారని,చేసిన అభివృద్ధిని చూసి తిరిగి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో తాగునీరు,సాగునీరు,విద్య,వైద్యం,పట్టణీకరణ,ఐటిపరంగా అభివృద్ధి చెందేలా ఎంతో కృషి చేశారని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.గత ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలో విద్యుత్ కోతలు అధికంగా ఉండేవని,తెలంగాణ ప్రాంతమంతా చీకటిగా ఉండేదని,తెలంగాణ ఏర్పడ్డాక 24 గంటల కరెంటు సరఫరా అవుతుందని అన్నారు.ధర్మపురి నియోజకవర్గం గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేయడం జరిగిందని,తెలంగాణ ఏర్పాటుకు ముందు ధర్మపురి నియోజకవర్గంలో కేవలం 40 వేల ఎకరాల వరకు మాత్రమే వ్యవసాయ సాగు అయ్యేదని,ప్రస్తుతం 1.24 లక్షల ఎకరాలు సాగవుతుందని అన్నారు.ఇటీవల ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.ప్రజలు మరోసారి ఆశీర్వదించి తనను గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.అనంతరం వేలాదిమంది బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,పార్టీ మద్దతు దారులతో స్థానికంగా పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంతోరెడ్డి, ఎంపిపి చిట్టిబాబు, రాజమణి, జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి,సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలి : ఎస్ఈ సత్యనారాయణ

**కోరుట్ల, ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ జగిత్యాల జిల్లా ఎస్ఈ సత్యనారాయణ అన్నారు. జగిత్యాల జిల్లా పరిధిలోని కోరుట్ల టౌన్, రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బంది అంతర్గత సమర్థత అభివృద్ధి కోసం శిక్షణ, విద్యుత్ సంస్థ అభివృద్ధి కోసం అవగాహన సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదు ్యత్ వినియోగదారులు అధికారులకు విన్నవించుకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పనిచేయాలని, వినియోదారులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 33, 11కేవీల లైన్‌ల నిర్వాహణ తరుచుగా చేస్తూ విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని, 100శాతం బిల్లులు వసూలు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ట్రాన్స్ ఫార్మర్‌లు కాలిపోకుండా లైన్‌లు పరిశీలించాలని, స్టాఫ్



స్థానికంగా హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఏఓ తిరుపతయ్య, డీఈలు తిరుపతి, రవీందర్, అధికారులు లక్ష్మణ్, ఆంజనేయరావు, రఘుపతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

**జూలపల్లి,ప్రభాతవార్త :** జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర పై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం రోజున అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ జూలపల్లి మండలంలో పర్యటించి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ వానాకాలం 2023 రూపాయలు,సాధారణ రకం ధాన్యానికి 2183 రూపాయలు ధర నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని,ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త,తాలు,మట్టి పెడలు,రాళ్ళు లేకుండా శుభ్రపరచాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని అదనపు కలెక్టర్ కోరారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్‌ను ఆధార్ కార్డును,బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని,ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని,ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరిచూసుకొని అందుబాటులో



ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని,రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ అభ్యర్థి దాసరి ఉష బీసీ బిడ్డను గెలిపించుకోవాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండల కేంద్రంలో బహుజన సమాజ్‌పార్టీ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బహుజన సమాజ్‌పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జెడ్పిటిసి బండారి రామ్మూర్తి,జిల్లా ఈసీ మెంబర్ కాంపల్లి బాబు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాలకు రాజకీయంగా అణిచివేస్తూ అగ్రకులాలు పార్టీల నాయకులు అధికారం సాధించుకునేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, పార్టీలు బీసీలకు టికెట్లు ఇవ్వకుండా అగ్రకుల నాయకులకు టికెట్లు ఇచ్చి బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా కుట్ర చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, పార్టీలను ఓడించి బహుజనులకు జనాభా ప్రాతిపదికన 60 అసెంబ్లీ సీట్లు బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించినటువంటి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా బీసీ వాదాన్ని బహుజన ఐక్యతను జోడించి పెద్దపల్లి లో నీలి జెండా ఎగరవేయాలని ఏనుగు గుర్తుకు ఓటు వేసి బీసీల ఆత్మగౌరవ బహుజను ఎగురవేయుటకు రాజకీయ పోరాటం చేస్తున్న బహుజనుల ఆడబిడ్డ దాసరి ఉషక్క ని అసెంబ్లీకి పంపించి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని కోరారు. బిఎస్పి మండల అధ్యక్షుడు సతీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నాగేష్, ప్రధాన కార్యదర్శి రంజిత్ ముదిరాజ్, మహిళ కన్వీనర్ భూష శారద, బివిఎస్ జిల్లా కో కన్వీనర్ విష్ణు ,అసెంబ్లీ కన్వీనర్ సాగర్, బిఎస్పీ నాయకులు ఊరెళ్ళ నరేష్‌గౌడ్, ఓం ప్రకాష్, చంద్రమౌళి, నాగరాజు, గజ్జల అఖిల్, రమేష్, గణేష్, హరీష్, సాగర్, తిరుపతి,క్యాథ్యం ప్రవీణ్‌కుమార్, పాలకుర్తి సాయికుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు. గురువారం కరీంనగర్ నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సీపీఐ కరీంనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్త సమావేశం సిపిఐ నాయకులు మామిడిపల్లి హేమంత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ.. రెండు పర్యాయాలు దేశంలో, రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ ధోరణితో నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడని, రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓడించడం కోసం ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు ఏకమై పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పొత్తుల్లో భాగంగా కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పురమల్ల శ్రీనివాస్ గెలుపు కోసం సిపిఐ శ్రేణులు పనిచేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ కరీంనగర్ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నగర సహాయ కార్యదర్శులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రేడ్డి, నగర కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు, కొట్టె అంజలి, గామినేని సత్యం, సునవాత్ శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, నందికొండ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## నవంబర్ 30 పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 30న గురువారం రోజున రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు వేతనంతో కూడిన ప్రభుత్వ సెలవును ప్రకటిస్తూ ప్రభుత్వం రాజపత్రాన్ని జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించినందున కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాలలో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని జిల్లాలో వందశాతం ఓటింగ్ జరిగేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

## అల్ఫోర్స్‌లో స్వచ్ దీపావళి వేడుకలు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** దీపావళి పండుగ వెలుగులు నింపేదని, కటాక్షములు సిద్ధించేటువంటి పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో సాంప్రదాయబద్ధంగా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఏర్పాటు చేసినటువంటి స్వచ్ దీపావళి పేరుతో నిర్వహించినటువంటి ముందస్తు దీపావళి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరి ఇంట్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ప్రత్యేకంగా దీపావళి పర్వదినాన్ని అత్యంత విశిష్టమైన శ్రీమహాలక్ష్మి వ్రతాన్ని నియమనిష్టలతో మహిళలు ఆచరిస్తారని, తద్వారా ధనప్రాప్తితో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. దీపావళి పండుగను ఆసరగా తీసుకొని చాలా మంది పటాకులు కాలుస్తారని, కానీ పటాకలను కాల్చడం వలన పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షకులుగా మెదులుతూ, సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ ప్రజలకు టపాకాయలను పేల్చడం వలన కలిగే హానిని, నష్టాలను దృశ్యమాలిక రూపంలో తెలియజేయడానికి ప్రతి ఒక్కరు ఆసక్తిని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైన్ ఎస్పీ శివమారుతి రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** యుపిఎస్సీ సివిల్స్‌లో 132వ ర్యాంకు సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్‌కి ఎంపికై ప్రస్తుతం శిక్షణలో ఉన్న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివ మారుతిరెడ్డి గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ శివమారుతిరెడ్డిని, వారి తండ్రి అంజిరెడ్డిని శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## అసహనంతోనే బీజేపీ మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని బీజేపీ పార్టీలో గత కొద్ది రోజుల నుండి శ్రమించిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, ఆదరణ, గౌరవం లేదని ఆవేదన చెందుతూ తన మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బోయిని వంశీకృష్ణ గురువారం రోజున విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పార్టీలో చేరినప్పటి నుండి అహర్నిషలు పార్టీ ఎదుగుదల కోసం కష్టపడ్డప్పటికీ నేడు ఫలితం లేకుండా పోయిందని, పార్టీలో అవమానాలు, విమర్శలు, ఛీత్కారాలు ఎక్కువయ్యాయని, ఇలాంటి అసహన పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక మీకు ఈ రాజీనామా పత్రాన్ని సమర్పిస్తున్నాను అని, మండల ఉపాధ్యక్ష పదవితో బాటు, క్రియాశీల సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి ఇచ్చిన రాజీనామా పత్రంలో పేర్కొన్నట్లు బోయిని వంశీ కృష్ణ తెలిపారు.

## గురువారం తొమ్మిది నామినేషన్లు ధాఖలు

**మంథని - ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా నామినేషన్ల ప్రక్రియలో గురువారం మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో 9 నామినేషన్ పత్రాలు ధాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. వీరిలో అజిత్‌కుమార్ సాగి ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, చల్లా నారాయణరెడ్డి బిఎస్‌పి మూడవ సెట్, పుట్ట మధూకర్ బిఆర్ఎస్ మూడవ సెట్, పుట్ట శైలజ బిఆర్ఎస్, పోతుల అన్వేష్ స్వతంత్ర అభ్యర్థి, ఆర్ల నాగరాజు అలియన్స్ ఆఫ్ డెమొ క్రటిక్ రిఫార్మ్స్ పార్టీ, చల్లా లక్ష్మణ్ స్వతంత్ర అభ్యర్థి రెండు సెట్లు, నాగినేని జగదీశ్వర్‌రావు స్వతంత్ర అభ్యర్థి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ మూడవసెట్, దాఖలు చేశారని ఎన్నికల రిటరి ్నంగ్ అధికారి తెలిపారు.

## తపాలా శాఖ పథకాలపై అవగాహన

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న పథకాలపై బ్రాంచ్ పోస్టుమాస్టర్ దురిశెట్టి రాజేశం గురువారం అవగాహన కల్పించారు. ఈమేరకు పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష యోజన అటల్ పెన్షన్ యోజన భేటి బచావో బేటి పడావో, జీవన జ్యోతి, భీమా లాంటి పథకాల్లో తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ బోనస్ లాంటి అవకాశాలున్నాయని ఇలాంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపతి, విష్ణువర్ధన్ రాజు, దువ్వ నవీన్, కొండ గణేష్, నాగ శ్రీను, వీరబత్తిని శ్రీనివాస్, అంజన్న, నరేష్, భూమానందం, రాకేష్, కైలాసపతి, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో నామినేషన్ పత్రాలతో మంత్రి హరీష్ పూజలు

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం తెల్లవారుజామున రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి హరీష్ రావు సిద్దిపేటలో నామినేషన్ వేసేందుకు తయారు చేసిన పత్రాలతో వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి హరీష్ రావు పర్యటనపై బయటకు సమాచారం తెలియకుండా ఆలయ ఓ అర్చకుడు ప్రత్యేకించి తగిన పూజలు జరిపించేందుకు ఏర్పాటు చేసినట్లు సమాచారం. కాగా కొండగట్టు అంజన్న ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో మానకొండూరు నుండి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ కూడా స్వామివారి సన్నిధిలో దర్శించుకుని ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## ప్రమాదపు అంచులో మిషన్ భగీరథ గేట్‌వాల్ గార్డు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో రోడ్డుకు సమీపంలో ఉన్న మిషన్ భగీరథ గేట్‌వాల్ గార్డు ప్రమాదపు అంచులో ఉన్న దృశ్యం గురువారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. నదరు గేట్‌వాల్ నిబంధనల మేరకు నిర్మాణం చేయకపోగా చుట్టు రాళ్ళను ఎత్తుగా పేర్చి వదిలేశారు. నీటి సరఫరా సమయంలో ప్రమాదం పొంచి ఉండటంతో అటువైపు వెళ్ళటానికి గ్రామస్తులు జంకుతున్నారు. మిషన్ భగీరథ నీటి పైపు ఎత్తువరకు గార్డును నియమించక అలానే వదిలి వేయగా, మిగిలిన భాగాల కింద రాళ్ళను ఉంచడంతో ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా మిషన్ భగీరథ సిబ్బంది దీన్ని పరిశీలించి తగిన మారమ్మత్తులు చేయాలని కొండాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి మీకు మరింత సేవ చేసుకుంటా



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి మీకు మరింత సేవ చేసుకుంటా అని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గురువారం కమలాపూర్ మండలంలోని లక్ష్మిపురం, నేరెళ్ళ, గూడూరు గ్రామాల్లో ప్రచార పర్వం కొనసాగించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, నూతన మేనిఫెస్టో విడుదల చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన వస్తోందని అన్నారు. రైతుల కోసం ఎకరానికి రూ. 16వేల రైతుబంధు, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకంతో 3వేల రూపాయలను ఇవ్వనుందని, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కుటుంబ భీమా పథకాన్ని, వికలాంగులకు రూ. 4వేల నుండి 6వేల పింఛన్ పెంచడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, నన్ను గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయడమే నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి, అంకతి సాంబయ్య, లక్ష్మి రవీందర్, కార్యకర్తలు, శ్రేయాభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద ర్యాలీని విజయవంతం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

శుక్రవారం జరగనున్న ప్రజా ఆశీర్వాద ర్యాలీని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ కలిసి ప్రజా ఆశీర్వాద ర్యాలీని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్ బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... శుక్రవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేస్తున్న ప్రజా ఆశీర్వాద ర్యాలీకి రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిధులుగా పాల్గొంటున్నారని కావున నియోజకవర్గంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని, ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర సిఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్, మనోహర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, వార్డు అధ్యక్షులు, విద్యార్థి నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి....

**బిఆర్ఎస్ పాలనలో అరాచకాలు, అక్రమాలు**

**ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**కొమొరెడ్డి కరంచంద్‌కు కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానం ఉంటుంది**

**కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి....బిఆర్ఎస్ పాలనలో అరాచకాలు, అక్రమాలు జరిగాయని నియోజకవర్గ ప్రజలంతా బిఆర్ఎస్‌కు బాయ్..బాయ్ - కాంగ్రెస్‌కు జై..జై అంటున్నారాని చెరుకు రైతుల చిరకాల స్వప్నమైన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించేది కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానం ఉంటుందికోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమొరెడ్డి రాములు నివాస ఆవరణలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్, కొమొరెడ్డి విజాయ్ ఆజాద్‌లు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆదిష్టానం నిర్ణయం మేరకు తనకు బి ఫాం అందజేశారాని ఇక్కడ కొమొరెడ్డి రాములు తనయుడు కొమొరెడ్డి కరంచంద్ కూడా టికెట్ ఆశించారాని కానీ టికెట్ కరంచంద్‌కు టికెట్ రానందుకు ఎందరో అపోహలు వ్యక్తం చేశారాని ఇట్టి విషయమై ముందుకు వచ్చి సమావేశం నిర్వహించి అందరం కలిసి వచ్చామని పార్టీ కోసం పని చేస్తామని తెలిపారు. ఇక్కడ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు 15సం.లు గెలుస్తూ ఉన్నారాని కానీ ఏమి అభివృద్ధి మాత్రం చేయలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని గతంలో మెట్‌పల్లి నియోజకవర్గంగా కొమొరెడ్డి రాములు చేసిన అభివృద్ధి, ధర్మపురి నియోజకవర్గంగా ఉన్న కోరుట్ల పట్టణంలో నా తండ్రి జువ్వాడి రత్నాకర్‌రావు చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతున్నాయే తప్ప బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని అరాచకాలు, అక్రమాలు మాత్రం జరిగాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ఆరాచక పాలనను అంతం మోందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాబోతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్‌కు బాయ్..బాయ్ - కాంగ్రెస్‌కు జై...జై అంటున్నారాని తెలిపారు. అలాగే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎంపి అర్వింద్ ధర్మపురి నోరు తెరిస్తే అన్ని జుటా మాటాలని బిజెపి పాలనలో దేశంలోనే అభివృద్ధి జరగలేదని తెలిపారు. అలాగే కొమొరెడ్డి కరంచంద్‌కు కా ంగ్రెస్ టికెట్ విషయంలో ఎలాంటి అపోహాలు తీసుకోవద్దని తామందరం కష్టపడి కాంగ్రెస్ గెలుపు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీలో ఆయనకు ఉన్నత స్థానం ఉంటుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం కొమొరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ జువ్వాడి నర్సింగరావును కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిపించి జెండా ఎగురవేయడం తథ్యమని కార్యకర్తలు అండగా నిలిచి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రోల్ల హన్మండ్లు, కౌన్సిలర్ యామ రాజయ్య, నాయకులు ఎండి రైస్, తిప్పిరెడ్డి, కొమొరెడ్డి లింగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9వ వార్డులో గడపగడపకు బిజెపి

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 9వ వార్డులో కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బూత్ నంబర్ 208, 209, 212, 213, 215, 221, 193, 194, 196, 197, 199, 202, 201, 190, 191, 192, 216, 217లలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు బొడ్ల నగేష్, బూత్ అధ్యక్షులు లింగమూర్తిల ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదని అత్యదిక శాతం అనర్హులకే అందజేశారాని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదని పైసా ప్రభుత్వం అని తెలిపారు. ప్రధాని మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ప్రపంచ దేశాలు ఇప్పుడు భారతదేశంను అనుసరిస్తున్నాయని అలాగే తెలంగాణ రాష్ట్రంను కూడా అబివృద్ధి పథంలో నడిపించేంది బిజెపి ప్రభుత్వమేనని ఇట్టి విషయాన్ని ప్రజలు గుర్తించి బిజెపి అభ్యర్థి అర్వింద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రశాంత్, రాజు, శ్రీవర్దన్, శ్రీలోక్, చిరంజీవి, అర్జున్, అరుణ్, నితిన్, రిషి, వినోద్, రాకేష్, భారత్, తదితరులు పాల్గొన్నారు.




## నేటి హరీష్ రావు రోడ్‌షోను విజయవంతం చేయండి..

**వీణవంక, ప్రభాత వార్త:**

నేడు జమ్మికుంట గాంధీ చౌరస్తా నుండి రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే అభ్యర్థి హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మద్దతుగా జరుపతలపెట్టిన రోడ్ షో కు వీణవంక మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్ళి రోడ్ షోను విజయవంతం చేయాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవా రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షునిగా సదానందం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షునిగా ఎగ్గేటి సదానందం ను నియమించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు నియామక పత్రాన్ని అందజేశారు. నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, చెన్నవేన రమేష్, ఒగ్గు కుమార్ స్వామి, పొన్నాల మల్లారెడ్డి, పుల్లారెడ్డి, ఫయాజ్, అంజి, లక్కీ, సూర్యతేజ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్మిన, నిలువ చేసిన చర్యలు తప్పవు.. ఎక్సైజ్ సిఐ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

అక్రమంగా మద్యం అమ్మిన, నిలువ చేసిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని జమ్మికుంట ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ హెచ్చరించారు. జమ్మికుంట పట్టణం నుండి మాచనపల్లి గ్రామానికి వెళ్ళే దారి వద్ద దాడి కాపలా నిర్వహిస్తుండగా మాచనపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి వెంకన్న అనే వ్యక్తి వద్ద అక్రమంగా తరలిస్తున్న 3.6 లీటర్ల మద్యం బాటిళ్ళను ఒక టివిఎస్ స్టార్ సిటీ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని కుమ్మరి వెంకన్న పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట ఎక్సైజ్ ఎండి. అక్బర్ హుస్సేన్ తెలిపారు. మద్యం ద్విచక్ర వాహనం విలువ రూ. 28,960 ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందని, ఎవరైన అక్రమ మద్యం అమ్మినా, నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు రమాదేవి, కబీర్‌దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుళ్ళు సిద్ధన్న, మహేష్, పదావరి, పద్మావతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖనిలో రేపు జరిగే రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

### రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిపై సమరం
### ఆర్ఎఫ్సిఎల్ దళారుల ఆస్తులు జప్తు చేసైనా బాధితులకు న్యాయం చేస్తాం
### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ పిలుపు



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రాంతంలో రేపు శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొనే సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖని దుర్గానగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్పడిన అవినీతి ఆరోపణలపై నిర్ధారణ చేస్తామని మక్కాన్‌సింగ్ తెలిపారు. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్) కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో దళారులకు లక్షలాది రూపాయలు ఇచ్చి మోసపోయిన నిరుద్యోగులకు పూర్తి స్థాయిలో వారి డబ్బులు వారికి వాపసు ఇప్పిస్తామని, అలాగే వారికి ఆర్ఎఫ్సిఎల్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో జరిగిన అనేక అవినీతి ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపించి, దోషులపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో కూడా స్థానిక ఎమ్మెల్యే అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ రాజకీయ నిర్బంధంలో ఉందని రాజ్‌ఠాకూర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పరిశ్రమ అయిన నూటికి నూరు శాతం ప్రజాస్వామ్యయుతంగా శాంతియుతంగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. సింగరేణి ఏరియాలో దాదాపు 18వేల మందికి ఇండ్ల స్థలాలు కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ హయాంలో పట్టాలు పంపిణీ చేసిందని, ఇక మిగిలిన వారికి కూడా పట్టాలు ఇస్తామని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు. శనివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే సభను ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి ప్రకాష్, గట్ల రమేష్, తిప్పారపు శ్రీనివాస్, పెండ్యాల మహేష్, మారెల్లి రాజిరెడ్డి తదితరులున్నారు.

## రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాజ్‌ఠాకూర్

### పాల్గొన్న పలువురు శ్రేయోభిలాషులు -సాదాసీదాగా నామినేషన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గురువారం ఎన్టీపీసీలోని ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు పూలమాలలతో, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గం ప్రజల ఆశీర్వాదాలతో నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు. అరాచక పాలన, దోపిడి పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా రామగుండం నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని అలన్నారు. చేతి గుర్తుకు



ఓటువేసి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అంతకు ముందు పవర్ హౌస్ కాలనీలోని శివాలయంలో, గౌతమీనగర్‌లోని సాయిబాబా దేవాలయంలో రాజ్‌ఠాకూర్ ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధవిభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

# పెద్దపల్లిలో బిఆర్ఎస్‌దే విజయం



### పేదలకు అండ... గులాబీ జెండా
### పెద్దపల్లి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా పెద్దపల్లిలో బిఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు స్వగృహం నుంచి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆర్డీఓ కార్యాలయాన్ని చేరుకొని నామినేషన్ దాఖలు చేవారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు స్వప్రయోజనం కోసం పని చేసే అభివృద్ధిని గాలికి వదిలేశారని అన్నారు. గత తొమ్మిదన్నర ఏళ్లలో వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచింది. కెసిఆర్ కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, దళిత బంధు, బిసి బంధు, కెసిఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతి నెల 3వేల రూపాయలకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా ఫించన్లను ఐదువేలకు, వికలాంగుల ఫించన్ 6వేలకు, రైతు బంధును 16వేలకు, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని 15లక్షల రూపాయలకు పెంచుతామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని దొంగ హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నియోజక వర్గ ప్రజల చేతిలో భంగపాటు తప్పదని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం శాత్రాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధికి, రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారంలో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తుందని, చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును ఈసారి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, పారుపల్లి ఉప సర్పంచ్ చొప్పరి అంజయ్య, మాజీ సర్పంచ్ చొప్పరి సంపత్, ముత్తారం మాజీ సర్పంచ్ రాపల్లి రామన్న తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## దళిత ద్రోహి సిఎం కెసిఆర్




పెద్దపల్లి, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ దళిత ద్రోహి అని కాంగ్రెస్ అనుబంధ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ ఆరోపించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. దళితులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణలో బిఆర్ఎస్ పాలనలో 12,643 మంది దళితులపై అఘాయిత్యాలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో దళితులు , బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో నాయకులు ఊట్ల వరప్రదీప్, నాతరి దేవేందర్, చిలుక రాజేశం, మాటూరి నర్సయ్య, నాతరి శంకర్, ఆరేపల్లి హేమన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కోరుకంటి




గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం ఎన్టీపీసీ టిటిఎస్‌లోని నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారిని, జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీకి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ భాను ప్రసాద రావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, నగర మేయర్ డాక్టర్ బంగ అనిల్ కుమార్‌లు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల జోరు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి కాంగ్రెస్‌లో చేరికల జోరు కొనసాగుతుంది. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలవేన కుమార్, కేతమ్మ, దామ స్వరూప తిరుపతి, దామ కుమార్, నెల్లి మధునయ్య, పుల్లూరి స్వామి, రాజం లక్ష్మయ్య, కండెం వెంకటస్వామి, కొప్పుల బాపు, తడవేన శేఖర్, నీలి లక్ష్మయ్య, వెంకటేష్, వెంకట్, పోచం, సదయ్య, సతీష్, శ్రీనివాస్, నర్సయ్య, కనకయ్య, సది, సతీష్, సాగర్, రాములు, కుమార్, శేఖర్, సురేందర్, చందు, శంకర్, అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపారస్తులు, పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు పార్టీ కండువాల కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
మంత్రి కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు మేనిఫెస్టోతో కూడిన టీ షర్ట్స్ ధరించి ఇంటింటా ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తు అధికారంలోకి రాగానే చేపట్టేబోయే మేనిఫెస్టోను ఇంటింటా అవగాహన కల్పించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద 3.50 లక్షలు పట్టివేత



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద బుధవారం రాత్రి తనిఖీలో భాగంగా 3.50 లక్షలు నగదును పట్టుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మహరాష్ట్ర నుండి కరీంనగర్‌కు వెళ్లున్న స్విఫ్ట్ డిజైర్ ఎంహెచ్ 48ఎ 5189 వాహనాం ద్వారా కరీంనగర్ వెళ్తుండి, చెక్ పోస్టు వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా డబ్బులు పట్టుబడినట్లు తెలిపారు. సరైన ఆధారాలు లేకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు వైద్య సిబ్బంది న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు. ఆస్పత్రి సూపరిన్‌డెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా కిట్స్‌లను గర్భిణీలకు అందచేశారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో లింగన్నపేట వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, సుస్మలతో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వనమాకు మద్దతు తెలిపిన గడల

**పాల్వంచ, నవంబర్ 9 – ప్రభాతవార్త:**
త్వరలో జరగబోయే తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కొత్తగూడెం టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించినట్లు హెల్త్ డైరెక్టర్, జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు పాత పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసానికి జీఎస్ఆర్ ట్రస్టు ఆర్గనైజర్స్ మోదుగు జోగారావు, అంజి నాయుడు, నరేష్‌లు వెళ్లి శాలువ కప్పి సన్మానించారు. కొద్దిసేపు హైదరాబాద్ నుంచి ఫోన్‌లో ఎమ్మెల్యే వనమాతో మాట్లాడారు. మీ గెలుపు కోసం నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గడల అన్నారు.

## కెకె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తెదేపా నాయకులు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్‌రెడ్డి సమక్షంలో గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి యెల్లే బాలకృష్ణలతో పాటు పటువురు నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో భాగంగా కెకెను మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోళ్లమద్ది గ్రామ మాజీ సర్పంచ్ గుండెల్లి ధర్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బార రాంచంద్రం, గ్రామశాఖ ఎస్సీ సెల్ సభ్యుడు బాబులు పార్టీలో చేరగా, వారికి కెకె పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెకె మహేందర్‌రెడ్డి గెలుపుకు తమ శాయశక్తుల కృషి చేస్తామన్నారు. అభ్యర్ఘి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## నేడు జనసేన అభ్యర్థిగా లక్కినేని నామినేషన్

**- జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలి**



**చుంచుపల్లి, నవంబర్ 9 – ప్రభాతవార్త:**
బీజేపీ బలపరుస్తున్న జనసేన అభ్యర్థిగా లక్కినేని సురేందర్ శుక్రవారం నామినేషన్ వేయనున్నట్లు మండలంలోని నందాతండా గ్రామ పంచాయతీలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో లక్కినేని సురేందర్ అన్నారు. బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా కొత్తగూడెం అసెంబ్లీ స్థానం జనసేన పార్టీకి కేటాయించారని, జనసేన పార్టీ అభ్యర్థిగా తనకు టిక్కెట్ కేటాయించారని, జనసేన కార్యకర్తలు, పవన్‌కల్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అదే విధంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని, నేడు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు

**పాల్వంచ, నవంబర్ 9 – ప్రభాతవార్త:**
సీపీఐ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు గురువారం పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. బీఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. తాము వేరే పార్టీ కౌన్సిలర్లు అయిన తెలిసినా కానీ స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తమ వార్డుల అభివృద్ధికి ఎంతో సహకరించారని అన్నారు. తామంతా బీఆర్ఎస్ అభ్యర్థి వనమా గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరెడ్డి, బోయిన విజయకుమార్, పి.సత్యనా రాయణ చారీ, నేరెళ్ల సమైఖ్య, మాచర్ల రాజకుమారీలు ఉన్నారు.






## అభివృద్ధి గుర్తించి....మరోమారు బిఆర్ఎస్‌ను గెలిపించండి

-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన



**మెట్‌పల్లి – ప్రభాతవార్త :**
కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు గెలిచి అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేశారాని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. గురువారం పట్టణంలోని 17వ వార్డులో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తారాని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్లు ఎనుగందుల వనజ శ్రీనివాస్, ఉజగిరి లక్ష్మి, కొమొరెడ్డి జ్యోతి శ్రీనివాస్, లంక గంగాధర్, కో ఆప్షన్ గైని లావణ్య, నాయకులు ద్యావతి అరుణ, ఆకుల లక్ష్మి, జరుపుల భారతి, వేముల ప్రభాకర్, హాలీం, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రుగొండ పీహెచ్‌సీని సందర్శించిన రాష్ట్ర వైద్యబృందం



**చంద్రుగొండ, నవంబర్ 9 – ప్రబాతవార్త:**



చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను రాష్ట్ర మాతాశిశు సంర క్షణ బృందం వైద్యులు సందర్శి ంచారు. జిల్లా పర్యటనలో భాగంగా గర్భిణీలకు అందుతున్న టువంటి సేవలను అడిగి తెలుసు కోవడం జరిగింది. చంద్రుగొండ మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించిన స్త్రీలతో ముఖా ముఖిగా వారితో గర్భిణీలకు సేవలు, హైరిస్క్ గర్భిణీల సేవలు, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు తెన్నులను పరిశీలించారు. ప్రజలందరూ కూడా సరైన సమయంలో గర్భిణల నమోదు జరిగి వైద్య సేవలతో పాటు అంగన్‌వాడీ సేవలను కూడా పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం అధికారులు డాక్టర్ అఖిల, డాక్టర్ కీర్తి, జిల్లా ఎంసీహెచ్ పీవో చైతన్య, డాక్టర్ కే.తనూజ,డాక్టర్ వెంకట్ ప్రకాష్, పీహెచ్‌ఎన్ చంద్రకళ, ఫార్మాసిస్టు లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, ఏఎన్ఎంలు పద్మ, జ్యోతి, సుజాత, ఎం.లక్ష్మీదేవి, ఆశాలు రాజేశ్వరి, బద్రి, రుక్మిణి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం లభిస్తుందని వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లె, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాల్లో గురువారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, బడుగు, పేద, బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని విశ్వసిస్తున్నారని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. గతంలో రైతులకు వరి ధాన్యం కొనుగోల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కానీ నేడు క్వింటాల్ వడ్లపై 4 కిలోలు అదనంగా దోపిడీ చేస్తున్నారని అన్నారు. వడగండ్ల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు. అధికార పార్టీ వారు బిఆర్ఎస్ ఓడిపోతే ఫించన్లు రావని అపోహలు సృష్టిస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కవిత, వినోద్ కుమార్ ఓడిపోతే ఫించన్లు ఆగాయా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్గల్ గ్రామానికి సంబంధించిన లింక్ రోడ్లను పూర్తి చేస్తామని, గుడిపేట, జోగాపూర్ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చందుర్తి మండల పరిధిలో ఒక కాలువ నిర్మాణం కూడా చేయకుండా కాలయాపన చేసారని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తుందని అన్నారు. గత 30 సంవత్సరాల నుంచి మీ మధ్య, మీడి బిడ్డగా వస్తున్న మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసిలటు మ్యాకల గణేష్ వనజా దేవస్వామి, నాయకులు పొద్దుపొడుపు లింగారెడి , ఎనగంటి శంకర్, గసిగంటి ప్రభాకర్, ముస్కు ముకుంద రెడ్డి, శ్రీహరి రెడ్డి, కనకరాజు, ముస్కు పద్మ మల్లారెడ్డి, పులి సత్యం గౌడ్, రవీందర్ రెడ్డి, వట్టిమల్ల రవితోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఎన్గల్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, నర్సింగాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# అట్టహాసంగా కొనసాగిన చల్మెడ నామినేషన్ ఘట్టం

**- వేలాదిగా తరలి వచ్చిన గులాబీ సైన్యం**
**- గులాబీ దండు కదిలింది... గుండెల నిండా అభిమానంతో**
**- గులాబీమయమైన వేములవాడ పట్టణం**

వేములవాడ, ప్రభాతవార్త.






గుండెల నిండా అభిమానంతో వేములవాడ నియోజక వర్గ గులాబీ దండు కదిలింది. వేలాది మంది గులాబీ సైనికుల రాకతో వేములవాడ పట్టణం గులాబీ రంగును పులుముకుంది. వివరాల్లోకి వెళ్తే... బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మినర్సింహ రావు గురువారం నామినేషన్ వేవారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద నుంచి రాజన్న ఆలయం మీదుగా తెలంగాణ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేములవాడ పట్టణంతో పాటు వేములవాడ అర్బన్, రూరల్, కథలపూర్, మేడిపల్లి, బీమారం, రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట మండలాల నుంచి సుమారు 20వేల మంది గులాబీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రధాన రహదారిలోని అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం తెలంగాణ చౌక్ వద్ద వేలాదిగా తరలి వచ్చిన గులాబీ సైన్యం సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి చల్మెడ భావోద్వేగ పూరిత ప్రసంగం చేశారు. ఈ గులాబీ సైన్యాన్ని చూస్తే మాటలు రావడం లేదని, ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చిన అన్నదమ్ములకు, యువకులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాబోయే 20 రోజుల్లో గులాబీ సైనికులందరూ కష్టపడి పని చేయాలని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన గులాబీ పార్టీ కుటుంబ సభ్యులను చూస్తుంటే గెలుపు పక్క అని పిస్తుందని, గులాబీ సైనికులందరూ కష్టపడి, ఎవరికీ భయపడకుండా, ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా పని చేయాలని, కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టి కాపాడుకుంటానని భరోసా చ్చారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ సైన్యాన్ని చూస్తే గెలుపు పక్క అనిపిస్తుందని, ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త వచ్చే 20 రోజులు ఎవరి గ్రామాల్లో వారే ఉంటూ ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలటంగాణ ఎట్లా ఉండే, ఇప్పుడు ఎట్లా ఉందనే విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన నష్టాన్ని, తెలంగాణపై చేసిన ద్రోహాన్ని ప్రజలకు అర్థం చేయించి, కాంగ్రెస్ నాయకులను ఓడించడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, జడ్పిటిసిలు మ్యాకల రవి, ఏషా వాణి తిరుపతి, నాగం భూమయ్య, గట్ల మీనయ్య, ఎంపిపిలు బూర వజ్రమ్మ బాబు, బండ మల్లేశం యాదవ్, చంద్రయ్య గౌడ్, లావణ్య రమేష్, రేవతి గణేష్, స్వరూప మహేష్, ఉమా రత్నాకర్ రావులతో పాటు ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుమారు 20వేల మంది పాల్గొన్నారు.

# తుల ఉమాను భారీ మెజారిటీతో గెలిపించాలి

**- మాజీ ఎంపిపి పెంటయ్య**

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ బిజెపి పార్టీ అభ్యర్థి తుల ఉమాను భారీ మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపాలని చందుర్తి మాజీ ఎంపిపి, బిజెపి నాయకులు చిలుక పెంటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో బిజెపి శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గ చరిత్రలో బిసి మహిళా బిడ్డకి అవకాశం రావడం గొప్పదని, అందుకే బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలటిపారు. బిజెపి ఏ వ్యక్తికి టికెట్ ఇచ్చిన కలిసి పని చేసే గెలిపించాలని అన్నారు. ఇప్పుడు అభ్యర్థిని మార్చాలంటూ పట్టుపట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఏది ఏమైనా మండలంలోని బిజెపి శ్రేణులు అందరూ ఏకతాటిపైకి వచ్చి, రానున్న రోజుల్లో శక్తివంచన లేకుండా కృషి చేసి, తులా ఉమాను గెలిపించి, వేములవాడ నియోజక వర్గాన్ని కాషాయం చేయాలని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోకోజి సతీష్, గడ్డం లక్ష్మారెడ్డి, తిపి రెడ్డి మనోహర్ రెడ్డి, మల్లేవం, హనుమయ్య చారి, మోకిలే విజేందర్, శంకర్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## నామినేషన్ దాఖలు చేసిన చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు గురువారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, జడ్పిటిసిలు మ్యాకల రవి, నాగం భూమయ్యలతో కలిసి వేములవాడ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి చల్మెడ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు. అంతకు ముందు రాజన్నను దర్శించుకున్న చల్మెడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**- సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



తెలంగాణ సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బిఆర్ఎస్‌ను మూడవసారి అధికారంలోకి తీసుకు వస్తాయని ఎల్లారెడ్డిపేట సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు ఎలగందుల అనసూయ నర్సింలు, మాజీ సర్పంచ్ నేపూరి మమతా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సిఎంకెసిఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ముద్రించిన కరపత్రాలను గడప గడపకు పంపిణీ చేసి, ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కెటిఆర్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కెటిఆర్‌కు లక్ష మెజారిటీతో గెలుపు తథ్యమని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలు వారి వారికి కేటాయించిన బూత్‌లలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్నికలు పూర్తయ్యే వరకు కెటిఆర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తుండగా, ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తుందని వారు తెలిపారు. ప్రచారంలో ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ బందారపు బాల్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అప్సర ఉన్నిసా, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు హాసన్ బాయి, ఎఎంసి డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్ రెడ్డి, గంట వెంకటేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బాబు, గణేష్, సుంకి భాస్కర్, ఎరుపుల తిరుపతి, దర్శనాల వెంకటేష్, జూబేర్ తదితరులున్నారు.

## ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు గురువారం నామినేషన్లు వేశారు. గురువారం మంచి రోజు కావడంతో ప్రధా న పార్టీల అభ్ యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. అందులో భాగంగా బిఆర్ఎస్ పార్ట్ తరపున ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం సాదా సీదాగా వచ్చి తన నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అలాగే ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లుట్ల రఘు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి బుధవారం తమ పార్టీ ప్రతినిధితో నామినేషన్ వేయగా శుక్రవారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వచ్చి మరోసారి తన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు 16 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం 9మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలుపుతూ





అందులో ఒకటి బిఆర్ఎస్, కాంగ్రెస్, ఇండియన్ ఫార్వర్డ్‌బ్లాక్ నుంచి ఆ పార్టీ అభ్యర్థులు శానంపూడి సైదిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పిల్లుట్ల రఘులు ఉండగా కాంగ్రెస్ పార్టీ పేరుతో చిలక కిషోర్‌కుమార్, బిఎస్‌పి నుంచి రాపోలు నవీన్, యుగతులసి పార్టీ నుండి దేశగాని సాంబశివగౌడ్, స్వతంత్ర అభ ్యర్థులుగా చీకూరు లీలావతి, పిన్నేని సంపత్‌కుమార్, కర్నాటి వెంకటేశ్వరరెడ్డిలు నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

## మట్టి ప్రమిదలను పంపిణీ చేసిన మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్

*మోత్కూర్ ప్రభాతవార్త:*

స్వచ్ దీవాళి శుభ్ దివాళీ కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మట్టి దీపాలను సిబ్బందికి మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ పంచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ.. పరాన్యవరణం కాలుష్యం కాకుండా దీపావళి పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే వస్తువులను వినియోగించకుండా ఉండాలని తెలిపారు.

## 18 మంది నామినేషన్లు దాఖలు

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



తుంగతుర్తి ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలవడానికి తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాదరి కిషోర్‌కుమార్, బిజెపి అభ్యర్థిగా కడియం రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరిని ఎంపిక చేయకపోవడంతో వడ్డేపల్లి రవి, భాషపొంగు భాస్కర్, మందుల సామేలు, కొండేటి మల్లయ్య, అద్దంకి దయాకర్ తరఫున ఆయన అనుచరులు, మోత్కుపల్లి తరఫున ఆయన అనుచరులు నామినేషన్ వేశారు. సిరిపుంగి అరవింద్‌కుమార్, కిరణ్‌కుమార్, సిరిపంజి నరసింహ, ఉడుగు సిద్దార్థ, కడియం సుహాసిని మొత్తం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

*నేరేడుగుమ్ము 09 ప్రభాతవార్త*

దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ నేరేడుగుమ్ము మండలంలోని మొదటగా తులసి ఆలయంలో పూజలు నిర్వహించి తన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాసురాజుపల్లి, గువ్వలగుట్ట, చిన్నమనగల్, పెద్దమనగల్, బుగ్గ తండా, బచ్చాపురం, కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రూ.2500 మహిళ చేయూత కింద ఇవ్వడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేస్తామని చెప్పారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మీరందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్



పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, వెంకటయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపానాయక్, బిక్కునాయక్, పెద్దమనగల్ ఎంపిటిసి యుగందర్‌రెడ్డి, సోమని నాయక్, శరత్ నాయక్, బాబురావు, లకన్ నాయక్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపిని గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



బిజెపి పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్యతో నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తుంగతుర్తి నియోజకవర్గానికి రహదారులు, విద్యుత్, ఉచిత బియ్యం సరఫరా వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. కెసిఆర్, కాంగ్రెస్ పార్టీల కుటుంబ పాలన నడుస్తుందని చెప్పారు. బిజెపి ఆభ్యర్థిని గెలిపించినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపి బూర నర్స య్యగౌడ్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, సంకినేని రవిందర్, కడియం కళ్యాణ్, దీనదయాళ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి తుంగతుర్తి మరింత అభివృద్ధి

*జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త*

తుంగతుర్తి ఎమ్మెల్యేగా మూడోసారి ఆశీర్వదించి గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తామని తుంగతుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తుంగతుర్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. గత పాలకులు చేసిన అభివృద్ధి గత పాలకులు చేసిన అభివృద్ధి శూన్యమని తాను తొమ్మిది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో 600 కోట్లతో హైవేలు, గ్రామాలు, తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేశామన్నారు. కాళేశ్వరం జలాలతో 1.40 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శం అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ లాంటి సంక్షేమ పథకాల పంపిణీకి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి మూడోసారి అత్యధిక



మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నే రేణుక లక్ష్మినర్స య్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్‌లు సునిత రామలింగయ్య, ఉషారాణి నాగరాజు, ఎంపిటిసి పద్మ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఏకకాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

*హుజూర్‌నగర్‌రూరల్*

*నవంబర్ 9 ప్రభాతవార్త*



రైతులకు ఏకకాలంగా రూ.2 లక్షలు రుణ మాఫీ చేసిన ఘనత కాం గ్రెస్ పార్ ్టకే దక్కిందని ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ ్యక్షులు ముస్తఫా అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన ఎన్ఎస్‌యుఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎని ్నకల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, రైతుల సమస్యల పరిషా ్కరం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. నవంబర్ 30న జరిగేఅసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ ఎమె ్మల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్ ్టతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

*కొండమల్లేపల్లి 09 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 1వ వార్డులో ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి మెనిఫెస్టోను అందించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర నాయకులు నాయిని మాధవరెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఖైజర్‌ఖాన్, సీనియర్ నాయకులు సుధాకర్, లింగయ్య, ముత్యాలు, బక్కులు, ఎంపిటిసి రాణి రాజునాయక్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మల్లేష్, వెంకటయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్యనాయక్, మోహన్ నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్, ఖదీర్, సేవానాయక్, శివ, అశోక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మండలంలో ప్రచారం

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. 8 గంటలకు మాదారం, 9 గంటలకు ఇటుకలపహాడ్, 10 గంటలకు పెర్క కొండారం, 4 గంటలకు ఊట్కూరు, 5 గంటలకు ఆకారం, 6 గంటలకు వల్లాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బహుజనులకు అండగా నిలిచేది బిఎస్‌పార్టీ

**- బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను బహుజనులు దూరం పెట్టాలి**
**- బిఎస్‌పి అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి**

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో బహుజనవాదం పేరుతో కొంతమంది ధనవంతులుగా మారారని కోట్లాదిరూపాయలు సంపాదించుకుని వందలాది ఎకరాలు సంపాదించుకున్నారని వచ్చే ఎన్నికల్లో బహుజనులందరు ఏకమైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధిచెప్పాలని బిఎస్‌పి అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో బిఎస్‌పి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి ధాఖలు చేసిన అనంతరం మంథని పట్టణంలో బారీ ర్యాలీ నిర్వహించారు. పాతపెట్రోల్ బంక్ నుండ అంబేడ్కర్ చౌక్ వరకు ర్యాలీనిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు ఆర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలల ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి శ్రీధర్‌బాబు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా అభివృద్ధికి దూరంగా ఉంటాడని అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి ఒక్కసారి ఎమ్మెల్యే అయితనే వందల కోట్లు సంపాదించుకున్నాడని వందలాది ఎకరలలో చేపల చెరువులు ఫాంహౌజ్‌లు



నిర్మించుకున్నారని ఆన్నారు. వీరు తమ స్వార్ధం కోసం ఎమ్మెల్యే పదవులను అనుభవించారని ఇలాంటి వారికి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వకూడదని ఆయన్నారు. బహుజనుల అభివృద్ధి కోసమే పుట్టిన బిఎస్‌పి పార్టీని ఆదరించాలన్నారు. తాను నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేసి చూపిస్తానన్నారు. అదేవిదంగా బిఎస్‌పి పార్టీ ఆశయాలను అనుగుణంగా నడుచుకుంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఎస్‌పి పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట మాజీ ఎంపిపి చల్లా సుజాతతో పాటు బిఎస్ఫి నాయకులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## స్వంత గూటికి చేరిన బట్టుపల్లి పర్వతాలు యాదవ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన పర్వతాలు యాదవ్ ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరగా గురువారం తిరిగి ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. మంథని పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త అంకిత భావంతో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపిపి కొండ శంకర్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలతో పేదవారికి అండగా కాంగ్రెస్ పార్టీ

**- మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ పేదవారికి అండగా ఉంటుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి శ్రీదర్‌బాబు అదిక మోజార్టీతో మంథని ప్రజలు గెలిపించి అండగా నిలవాలని మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి, మైదుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే బిఆర్ఎస్ నాయకులు తెలంగాణను దోచుకున్నారని లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయి శిథిలావస్థకు చేరుకుందని ఈ ప్రాజెక్టు మూలంగా మంథని మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వేలాది ఎకరాలు ముంపుకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవట లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటంతో పాటు రైతులను, కౌలురైతులను అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. పేదవర్గాలకు అన్నివిధాలుగా న్యాయం జరగలంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి శ్రీధర్‌బాబును గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మంథని కౌన్సిలర్



పెండ్రు రమ సురేష్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి నూకల బానయ్య, మాజీ సర్పంచ్‌లు జనగామ రత్నదీప నర్సింగరావు, నాగుల రాజయ్య,కరుణ కృష్ణ, సీమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, బిసిసెల్ అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, పర్శవేన మోహన్‌యాద్, తోకల మల్లేష్,కుడుదుల వెంకన్న, కూర కోటేష్ మహిళా నాయకులు హుస్సేనీబీ, చెరుకుతోట శారద, అక్కపాక కవిత, మంథని నాగలక్ష్మి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేరిన మాజీ ఉపసర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం అక్కెపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పెయ్యల సంధ్య కుమార్, సీనియర్ నాయకులు పెద్ద సదయ్య, కోటేష్, సాయి గురువారం వారి అనుచరులతో కలసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంథనిలోని రాజగృహాలో పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో ఉండని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుతో తమ సమస్యలు చెప్పుకోవటానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందుబాటులో ఉండే పుట్ట మదు గెలుపుకోసం తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## భారీ ర్యాలీతో బిఎస్‌పి అభ్యర్థి గోలి మోహన్ నామినేషన్

వేములవాడ, ప్రభాతవార్త.

బిఎస్‌పి అభ్యర్థి గోలి మోహన్ భారీ ర్యాలీతో గురువారం నామినేషన్ వేశారు. నామినేషన్‌కు ముందు వేములవాడ పట్టణంలోని అన్ని ప్రధాన దారుల నుంచి వేలాది మందితో ర్యాలీ నిర్వహించి, నామినేషన్ దాఖలు చేశారు. గోలి మోహన్ నామినేషన్‌తో వేములవాడ పట్టణంలోని రహాదారులు జనసంద్రంగా మారాయి. నామినేషన్‌కు వచ్చిన జన




సందోహాన్ని చూసి గెలుపు ఖాయం అయినట్లుగా ప్రజలు భావిస్తున్నారు. బిఎస్‌పిజెండాలు, పాటలతో వేములవాడ పట్టణం మారుమోగింది.

## మంథని పట్టణంలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మంథని - ప్రభాతవార్త

నిత్య ప్రజలకు అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ వచ్చే విధంగా సహకరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని పలువార్డుల్లో ఆయన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు



ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంతో పాటు మంథని పట్టణాన్ని అన్నివిధాలుగా పుట్ట మదు అభివృద్ధి చేశాడని అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడిగే వారికి తగినవిధంగా బుద్ధిచెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వికె రవి, నక్క నాగేంద్ర శంకర్ బిఆర్ఎస్ నాయకులు నక్క శంకర్, మంథని విజయ్‌కుమార్, గట్టు రాధాకృష్ణ, మార్వాక రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాల్లో స్వల్ప మార్పులు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త

ఎన్నికల సంఘం ఈసారి పోలింగ్ బూత్‌లలో స్వల్ప మార్పులు చేసిందని మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్యయాదవ్ తెలిపారు. పట్టణంలోని కెఎన్ఎం డిగ్రీకళాశాలలో గురువారం జరిగిన పివోలు, ఎపివోల శిక్షణలో కొత్తగా వచ్చిన మార్పులను వివరించారు. ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉన్న ఓటరుకు సహాయకుడిగా గతంలో పద్దెనిమిదేళ్ల లోపు వారిని అనుమతించే వారు. అప్పుడు వారికి ఇంకు పెట్టివారు కాదు. ఈ సారి మాత్రం ఓటరు సహాయకుడు అదే బూత్ ఓటరై ఉండాలి. తన ఓటు వేసిన తర్వాత మరొకరికి సహాయకుడిగా వెళ్లాలి. ఓటు వేసేప్పుడు ఎడమ చేయి చూపుడు వేలుకు ఇంక పెడుతారు. అతడే సహాయకుడిగా వెళితే కుడి చేత చూపుడు. వేలుకు కూడా ఇంకు పెడతారు. ఒక ఓటరుకు ఒకసారి మాత్రమే సహాయకుడిగా వెళ్లే అవకాశం ఉంటుంది. గతంలో మాక్ పోలింగ్‌ను అరగంట ముందు ఏజెంట్ల సమక్షంలో నిర్వహించే వారు. కాని ఈసారి దాన్ని 90 నిమిషాల ముందు అంటే ఉదయం 5:30 గంటలకు ప్రారంభిస్తారు. ఏజెంట్లు రాకపోతే 16 నిమిషాలు వేచి చూసి బూత్‌లో అందుబాటులో ఉన్న అధికారులే మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. గతంలో బూత్ పరిధిలోని ఓటరే పోలింగ్ ఏజెంటుగా ఉండాలన్న నిబంధన ఉండగా, తాజా నిబంధనల ప్రకారం..నియోజకవర్గ పరిధిలో ఏ ఓటరు అయినా ఏజెంటుగా ప్రజాప్రతినిధులను అనుమతించే వారు కాదు. ఈ సారి సర్పంచ్, వార్డు, సభ్యులు కూడా ఏజెంట్లుగా కూర్చొనే అవకాశం కల్పించారన్నారు.



# కేంద్రం ఇచ్చిన నిధులు.. కేసిఆర్ కుటుంబం తింటుంది





మొదటి పేజి తరువాయి

గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నామినేషన్ వేస్తున్న కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆధేశాలతో కేంద్ర మంత్రి జితేందర్‌సింగ్ హాజరైనట్లు ఆయన తెలిపారు. అనంతరం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి రోడ్‌షోకు ఆశేశంగా జనం తరలివచ్చారు. రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో ప్రతి సంక్షేమ కార్యక్రమానికి వేలాది కోట్ల రూపాయల నిధులు తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తుంటే ఆ నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ, కమీషన్ల రూపంలో ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతున్నదని, బిఆర్ఎస్ ప్రభుత్వ ఆవినీతి అక్రమాలపై ప్రజలు పెదవి విరుస్తున్నారని, ఈ నెల 30న జరుగనున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు మార్పుకోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నదని, పేదలకు న్యాయం జరగబోతున్నదని కేంద్ర మంత్రి జోస్యం చెప్పారు.

**నా పదవి హుజురాబాద్ ప్రజలు పెట్టిన రాజకీయ బిక్ష..** 23ఏళ్లుగా మీ బిడ్డగా మీ ముందు ఉన్నాను. నా కొడుకు ఎవరో మీకు తెలుసా..? నా బిడ్డ ఎవరో మీకు తెలుసా..? ప్రజల కోసం నిబద్దదతతో పనిచేస్తున్న, కుటుంబం కోసం కాదు... మీరు ఓట్లు వేసి మళ్లి గడిల ముందు చెప్పులు పట్టుకుని పోవాలా..? అంటూ ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరచకం రాజ్యమేలుతుందని, యువత, పేద, మధ్య తరగతి కుటుంబాలు, రైతాంగం రోడ్డున పడుతున్నదని, ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అరిగోస పడుతున్నారని, దుర్మార్గపు ప్రభుత్వాన్ని ప్రజలు కూకటివేళ్లతో కూల్చే రోజులు దగ్గర పడ్డాయని హుజురాబాద్ ప్రస్తుత ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కల్వకుంట్ల కుటుంబానికి బానిసలుగా పనిచేస్తే వారు మంచోళ్లు.. ప్రశ్నిస్తే పగపట్టి బయటకు పంపిస్తారు.. అది వారి రాజనీతి అని, కేసిఆర్ పాలనపై ఈటల రాజేందర్ విరుచుకుపడ్డారు.

గత ఉప ఎన్నికలలో హుజురాబాద్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ నేతలను ప్రజలు నిలదీయాలని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. 2021లో ఆరు నెలల పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు అలుపెరగని పోరాటం చేసి, అధికారాన్ని అనగదొక్కి హుజురాబాద్ ప్రజలు గెలిచారని, ఆ ఘన చరిత్ర ఈ ప్రాంత ప్రజలదన్నారు. నాకున్న ఈ రాజకీయ పదవి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని ఈటల రాజేందర్ అన్నారు. నా ఇంటికి ఏ మనిషి వచ్చిన ఆ వ్యక్తిలో వారి కులం.. వారి మతం.. నాకు గుర్తుకు రాదని, వారి కళ్లల్లో సంతోషం ఉందా..? దు:ఖం ఉందా..? బాధ ఉందా..? గుర్తించడమే నా అభిమతం అనా న్నరు. నాకు చేతనైతే సహాయం చేస్తాను.. లేకపోతే లేదు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను పనంగా పెట్టి పోరాటం చేసి త్యాగామూర్తుల పేరున స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపం తొలగించి, వేరే స్థూపం నిర్మించి, తెలంగాణ ద్రోహుల పేరు పెట్టుకున్నారని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. బారతీయ జనతా పార్టీ అబ్దుల్ కలాం దలిత బిడ్డలను, గిరిజన బిడ్డలను దేశానికి రాష్ట్రపతిలను చేసిన ఘనత నరేంద్రమోడికే దక్కుతుందన్నారు. నేను హుజురాబాద్ ప్రజల ఆశీస్సులతో ఏడుసార్లు పోటిచేసిన ఏనిమిదోవ సారి పోటీ చేస్తున్న నన్ను కాపాడుకునేది.. నన్ను గెలిపించుకునేది నా హుజురాబాద్ ప్రజలు.. దొంగలకు కమీషన్ ఏజెంట్లకు హుజురాబాద్ ప్రజలు పట్టం కట్టారు. ఇది ఉద్యమ గడ్డ.. ఇది పోరాటాలు చేసిన ప్రాంతం.. ఎవరి వ్యక్తిత్వాలు ఎంటో.. ఈ ప్రాంత ప్రజలకు తెలసున్నారు. మీ అందరి ఆశీస్సులతో ఈ నెల 30న జరిగే ఎన్నికలలో నన్ను ఆశీర్వదించండి.. నా గెలుపు మీ గెలుపే అంటూ ఈటల రాజేందర్ చేతులెత్తి ఆశేశంగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేసారు. అనంతరం ఈటల సతీమణి జమున మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో కేసిఆర్‌ను ప్రజలు ఎంత కసిగా ఓడించారో.. ఇప్పుడు కూడా అదే పట్టుదలతో బిఆర్ఎస్‌ను ఓడించాలి.. ఏడుసార్లు రాజకీయ భిక్ష పెట్టారు. ఏనిమిదోవ సారి జరుగుతున్న ఈ ఎన్నిక చాలా కీలకమైనదని, ఆశీర్వదించాలని అందరిని జమున ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ బిజెపి నాయకులు పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, ఈటల సతీమణి జమున, గంద్ర నళిని, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, చంద్రిక, రమాదేవి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, సంపెల్లి సంపత్‌రావు, ఆకుల రాజేందర్‌లతో పాటు వేలదిమంది రోడ్‌షోలో పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీ తరపున తన నామినేషన్‌ను గురువారం దాఖలు చేశారు. డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, బుగ్గారం జెడ్పిటిసి సభ్యులు బాదినేని రాజేంధర్‌తోపాటు బిఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అంతకుముందు మంత్రి ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని పూజలు నిర్వహించారు.



# కొదురుపాక చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**వేములవాడ, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో భాగంగా గురువారం కొదురుపాక చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల నమోదు రిజిస్టర్, పోలీసులు వాహనాల తనిఖీలు ఎలా చేస్తున్నారో పరిశీలించారు. వాహనాల తనిఖీల సమయంఓల అప్రమత్తంగా ఉండాలని, నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా చేస్తే వారిపై ఎన్నికల చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

**వేములవాడ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూముల పరిశీలన...** వేములవాడ పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను డీఎస్పీ నాగేంద్ర చారితో కలిసి ఎస్పీ గురువారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



# ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే ఒక గుర్తింపు

- సిరిసిల్ల ఎమ్మెల్యేగా చెప్పుకోవడానికి గర్వపడుతున్నా
- బాధ్యత పెరిగింది..ఇతర ప్రాంతాల్లో తిరుగుతున్న
- మరోసారి బ్రహ్మండమైన మెజారిటీతో గెలిపిస్తారనే నమ్మకం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు
- సిరిసిల్ల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు






**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 09, ప్రభాతవార్త:** నాకు రాజకీయంగా జన్మనిచ్చి రాష్ట్రంలో, దేశంతో పాటు విదేశాల్లో నా కంటూ ఒక గుర్తింపు దక్కిందంటే సిరిసిల్ల ప్రజలు పెట్టిన ఆశీర్వాదమేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. గురువారం సిరిసిల్ల ఆర్‌డిఓ కార్యాలయంలో సిరిసిల్ల బిఆర్ఎస్ అభ్యర్థిగా కెటిఆర్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఎక్కడికెళ్లినా సిరిసిల్ల ఎమ్మెల్యేగా చెప్పుకోవడానికి గర్వపడుతన్నానని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా నాలుగు సార్లు ప్రజాప్రతినిధిగా గెలిచానని శక్తివంచన లేకుండ ఇటు అభివృద్ధి అటు సంక్షేమాన్ని మేళవించి కులం, మతం అనే తేడా లేకుండ నిష్పక్షపాతంగా అవినీతిరహితంగా సిరిసిల్ల ప్రజలు తలెత్తుకునే విదంగా పని చేశానని చెప్పారు. ఈ రోజు 15 ఏండ్లలో సిరిసిల్లలో ఏం జరిగిందంటే, సిరిసిల్ల ఎట్లుంది ఎట్లా అయిందంటే చిన్న పిల్లాడని అడిగినా సమాదానం దొరుకుతుందన్నారు. సిరిసిల్లలో అన్ని రంగాలు విద్యా, వైద్యం, సాగు, తాగు నీరు, పట్టణ, పల్లె ప్రగతి ఏ రంగం తీసుకున్నా మనం రాష్ట్రంలో ముందుటామని కెటిఆర్ తెలిపారు. మీ బిడ్డగా నియోజకవర్గ ప్రతినిధిగా రాష్ట్ర స్థాయిలో గౌరవం పెరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలో తిరగాల్సిన పరిస్థితి ఉండడంతో ఇక్కడ ఇంటింటికి, ఊరూర ప్రచారం చేయలేపోతున్నానని తెలిపారు. ఇక్కడి ప్రజలపై తనకు నమ్మకం ఉందని బ్రహ్మండమైన మెజారిటీతో గెలిపిస్తారని తెలిపారు. తెలంగాణకు ఉన్న 23 ఏండ్ల గొంతుక, తెలంగాణ ప్రజల తరపున దేశవ్యాప్తంగా వాణి వినిపిస్తోన్న కెసిఆర్‌ను తెలంగాణలోనే బొందపెట్టడానికి కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్రమోడిలు దండయాత్ర చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్‌పై డిల్లీ దండయాత్ర చేస్తోంటే కెసిఆర్‌కు అండగా నిలబడుదామా...లేదా డిల్లీతో గొంతు కలిపి మనం కూడ కెసిఆర్ గొంతు పిసుకుదామా ఒకసారి ఆలోచించాలని కోరారు. తాత్కలికంగా ప్రలోబాలకు పైసలకు, మందుకు లొంగిపోతే దీర్ఘకాలికంగా బాదపడాల్సి వస్తుందన్నారు. ఒకసారి తప్పు చేస్తే తిరిగి 50 ఏండ్లు బాదపడాల్సి వస్తుందని కెటిఆర్ హెచ్చరించారు. ఉన్న తెలంగాణ గొంతును పోగోట్టుకుంటే డిల్లీ, గుజరాత్‌లకు దాసోహం కావాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. 55 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పి ఓట్లు అడగాలని అలాగే తొమ్మిదన్నర సంవత్సరాల బిజెపి రాష్ట్రానికి ఏం చేసిందో నిలదీయాలని పిలుపునిచ్చారు. కరంట్, సాగు, తాగు నీరువ్వని, సంక్షేమం సరిగా చేయని కాంగ్రెస్‌కు ఓటేద్దామా ఆలోచించాలన్నారు. డిల్లీ నుంచి వచ్చేవాళ్లు ఈరోజు వస్తరు, రేపు పోతరని వాళ్ల గులాములు, బానిసలు ఏం చేయాలన్న డిల్లీ అనుమతి తీసుకోవాలన్నారు. కరంట్ కావాలా..కాంగ్రెస్ కావాలా...కన్నీళ్లు కావాలా..నీళ్లు కావాలా... కెసిఆర్ స్కీంలు కావాలా...కాంగ్రెస్ స్కాంలు కావాలో తెలంగాణ రైతులు ఆలోచించాలని కోరారు. మన నాయకుడు తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను కాపాడుకోవాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు. దొరుకుతోందని తెలిపారు. తెలంగాణలో కెసిఆర్‌ను తిరిగి గెలిపించాలని ప్రజలకు కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, దరువు ఎల్లన్న, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, రామ్మోహన్, గజబీంకార్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.